TGTEL/25/A0784

# నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక



మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

3 లో..

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | ఆదివారం | 06 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 34 | పేజీలు : 8 | వెల : 4/-

# చర్చకు సై..



- రేవంత్ రెడ్డికి కేటీఆర్ ప్రతి సవాల్..
- చర్చకు రండి.. రామచందర్ రావు
- మధ్యలో ఎంట్రీ ఇచ్చిన జగ్గారెడ్డి..
- కేటీఆర్, హరీశ్ సెకండ్ బెంచ్ నాయకులు
- మీకెందుకు జక్యమంటూ జగ్గారెడ్డి కౌంటర్

(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాళ్లతో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. బనకచర్ల ప్రాజెక్టులతో మొదలైన హాట్ హాట్ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ భేరీలో బీఆర్ఎస్, బీజేపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాళ్లతో రాజకీయాలు మరింత రంజుగా మారాయి. సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంపై చర్చకు సిద్ధమా అంటూ చేసిన సవాల్?పై కేటీఆర్ ప్రతి సవాల్ విసిరారు. ఈ అంశంపై ఇప్పటికే మంత్రి సీతక్క సహా పలువురు స్పందించగా, తాజాగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ క్రమంలో కేసీఆర్, రేవంత్ లాంటి ఫస్ట్ బెంచ్ నాయకుల మధ్య జరిగే చర్చల్లో కేటీఆర్, హరీశ్ రావు వంటి సెకండ్ బెంచ్ నాయకుల జోక్యం అవసరమా అని ఎద్దేవా చేశారు. మరోవైపు ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అంటూ కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రామచందర్ రావు యూరియా కొరతపై చర్చకు సిద్ధమా అని రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇలా తెలంగాణ రాష్ట్రంలో సవాళ్లు ప్రతి సవాళ్ల పర్వం కొనసాగుతోంది.



## మాకు తొంబై సీట్లు

- యూరియ కొరతపై చర్చకు సిద్ధమా
- రేవంత్ రెడ్డి సర్కార్ కు రామచందర్ రావు సవాల్

ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అంటూ కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ బీజేపీ అధ్యక్షులు రామచందర్‌రావు ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వాళ్లు నిలబెట్టుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలను మోసం చేశాయని మండిపడ్డారు. రాష్ట్రంలో యూరియా కొరత



మిగతా 2వ పేజీలో..

## మీరు సెకండ్ బెంచ్ లీడర్.. మీ జోక్యం అవసరం లేదు

కేటీఆర్ కు కౌంటర్ ఇచ్చిన జగ్గారెడ్డి

కేసీఆర్, రేవంత్ లాంటి ఫస్ట్ బెంచ్ నాయకుల మధ్య జరిగే చర్చల్లో కేటీఆర్, హరీశ్ రావు వంటి సెకండ్ బెంచ్ నాయకుల జోక్యం అవసరమా అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. ఎందుకంటే రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రమ్మని కేసీఆర్?కు సవాల్ చేస్తే, కేటీఆర్ క్లబ్?కు రా అని సమాధానం ఇస్తున్నారని గుర్తు చేశారు. ఇది వారి మధ్య ఉన్న రాజకీయ నైపుణ్యాన్ని



మిగతా 2వ పేజీలో..

## పే సీఎంగా రేవంత్ పేరు సంపాదించారు

- చర్చకు సై..72 గంటల టైం ఇస్తున్నా
- రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

రైతులకు ఎవరు ఏం చేశారో చర్చిద్దామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. రైతు సంక్షేమం గురించి చర్చించేందుకు తెలంగాణలో ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని ఆయన అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈనెల 8న ఉదయం 11 గంటలకు సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో రేవంత్ రెడ్డితో

మిగతా 2వ పేజీలో..

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం

మిగతా 2వ పేజీలో..

# అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు

మిగతా 2వ పేజీలో..

# అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

వరుసగా ఢీకొన్న బస్సులు

శ్రీనగర్ :

అమర్‌నాథ్ యాత్రికులు వెళ్తోన్న బస్సులకు ప్రమాదం జరిగింది. వరుసగా ఒకదానినొకటి ఐదు బస్సులు ఢీకొనడంతో 36 మంది యాత్రికులు గాయపడ్డారు. జమ్మూకశ్మీర్లోని రాంబన్ జిల్లా చందర్‌కోట్ వద్ద పహల్గాం బేస్ క్యాంప్‌నకు వెళుతుండగా ఈ ఘటన



మిగతా 2వ పేజీలో..



## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు

మిగతా 2వ పేజీలో..

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలనుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా

మిగతా 2వ పేజీలో..

# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ఏ దేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్రమంత్రి పీయూష్




న్యూఢిల్లీ, :

ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్ని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థ్యం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్

మిగతా 2వ పేజీలో..



## భారీ వరదలతో హిమాచల్ అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్

3 లో..



## మహిళలకు మరో వరం

- ప్రకటించిన రేవంత్ సర్కార్..
- భూ రిజిస్ట్రేషన్లలో స్టాంప్ డ్యూటీ తగ్గింపు

2 లో..

# వీరి కథే వేరు!

పైకి స్వయం ఉపాధి బిల్డప్.. లోన మాత్రం యవ్వారం వేరు

- స్వయం ఉపాధి ప్రాజెక్టుల ఉద్దేశం పక్కదారి
- ఆ భూముల్లో అసాంఘీక కార్యక్రమాలు
- వీటిపై పర్యవేక్షణ ఏదీ...?
- కాసుల కక్కుర్తితో కన్నెత్తి చూడని అధికారులు ?



అబ్దుల్లాపూర్‌మెట్ -నేటి ప్రభాత సూర్య :

ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా యువత స్వయం ఉపాధి వైపు మొగ్గుచూపుతుంటే ప్రభుత్వాలు కూడా వాటిని ప్రోత్సహించే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా ఏ స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం నుంచి సదుపాయాలు పొందుతున్నారో వాటి ఉద్దేశం పక్కదారిపడుతున్నట్లు అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో కనిపిస్తోంది. స్వయం ఉపాధి పథకాల కింద డైరీ ఫాములు, అగ్రికల్చర్ ఫామింగ్ పేరుతో వ్యవసాయ భూములను లీజుకు తీసుకొని వాటిని వేరే మార్గాల్లో ఉపయోగించుకొంటున్నారు అన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఈ స్వయం ఉపాధి పథకాల కోసం ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలతో ఈ భూములను డైరీ ఫాములు, అగ్రికల్చర్ ఫామింగ్ పేరుతో తీసుకొని వాటి స్థానంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు సమాచారం. మరికొందరు అగ్రికల్చర్ ఫామింగ్ పేరిట భూములు తీసుకొని ఆ భూముల్లో ఫామ్ హౌస్ లు నిర్మించి రేవ్ పార్టీ ఇతర అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మార్చుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వయం ఉపాధి ప్రాజెక్టు కింద తీసుకొన్న భూములు కాబట్టి ఆయా ప్రాజెక్టులతో బోర్డులు పెట్టి వాటిపై పోలీసు ఇతర అధికార నిఘా ఉండదన్న ధీమాతో కొందరు ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. యువతకు

మిగతా 2వ పేజీలో..

# రాజాసింగ్‌ను వదిలించుకునేందుకు బిజెపి సిద్ధం



- ఇక ఎంతమాత్రం ఉపేక్షించరాదన్న భావన
- త్వరలోనే బిజెపి నిర్ణయం తీసుకునే అవకాశం

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

పంటి కింద రాయిలా పరిణమించిన గోషామహల్ శాసనసభ్యుడు రాజాసింగ్‌ను వదిలించుకోవాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలుస్తున్నది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరుపై కేంద్ర నాయకత్వం మీద నిరసన గళం విప్పిన రాజాసింగ్ ఏకంగా పార్టీకి రాజీనామా చేస్తూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా స్పీకర్‌కు లేఖ రాసి తన అసెంబ్లీ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయించాలని మాట్లాడారు. తాను ఇక ఏమాత్రం బీజేపీ సభ్యుడిని కానని కూడా ప్రకటించారు. దీంతో ఇదే అదునుగా ఆయనను పార్టీ నుంచి బయటకు పంపాలని రాష్ట్రంలోని పలువురు నేతలు పావులు కదుపుతున్నట్టు తెలిసింది. పలుమార్లు పార్టీని, పార్టీ నేతలను ఇరుకున పెట్టేలా వ్యవహరించిన రాజాసింగ్‌ను వదిలించుకోవడానికి ఇదే కలిసి వచ్చిన సమయమని వారు భావిస్తున్నట్టు సమాచారం. ఇంకెంతకాలం ఆయనను భరించాలని పలువురు నేతలు పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద ప్రస్తావించినట్టు తెల్సింది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, సంస్థాగత వ్యవహారాల జాతీయ కార్యదర్శి తదితరులకు ఇదే విషయాన్ని రాష్ట్ర పార్టీ నివేదించినట్టు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కేంద్ర పార్టీకి ఒక లేఖను కూడా పంపినట్టు తెలిసింది. లేఖపై సంతకం చేసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, కొత్త అధ్యక్షుడు రాంచందర్‌రావు సహా ముఖ్యనేతలంతా ఉన్నట్టు చెప్తున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ ఇస్తే స్పీకర్‌కు రాజాసింగ్‌పై పార్టీ నిర్ణయాన్ని వివరిస్తూ లేఖ రాయాలని నిర్ణయించినట్టు- తెలిసింది. పార్టీ ఆదేశాలు వస్తే అప్పుడు స్పీకర్‌కు లేఖ ఇస్తామని బీజేపీకి చెందిన కీలక నేత ఒకరు వెల్లడించారు. ఒకవేళ బీజేపీ కేంద్ర నాయకత్వం సమ్మతిస్తే జూలై నెలాఖరులోపే రాజాసింగ్ వ్యవహారం తేలిపోతుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీతోపాటు అసెంబ్లీ స్పీకర్ కూడా ఆయన రాజీనామాను ఆమోదిస్తే గోషామహల్‌లో ఉప ఎన్నిక తప్పదని తెలుస్తున్నది. జూబ్లీహిల్స్‌తోపాటే గోషామహల్‌కు కూడా ఉప ఎన్నిక జరిగే అవకాశాలు ఉంటాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ విడుదల కానుంది. అప్పుడే రాష్ట్రంలోని ఈ రెండు నియోజకవర్గాలకు కూడా ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

# అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

మొదటిపేజీ తరువాయి..

రావడం బీజేపీలోనే సాధ్య మని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచం ణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రరావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

# ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

మొదటిపేజీ తరువాయి..

భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్టైల్స్,రత్నాలు,ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్,రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగివచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## నీటికుంటలో పడి అక్కాతమ్ముళ్ల మృతి

**అదిలాబాద్:** ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. మావల పరిధిలోని గ్రీన్‌సిటీ సమీపంలో సైకిళ్లు నడుపుతూ వెళ్తుండగా.. ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న నీటి కుంటలో పడి అక్క వినూత్న (11), తమ్ముడు విధాత (9) మృతి చెందారు. వారి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- వెల్లడించారు.

# మహిళలకు మరో వరం

- ప్రకటించిన రేవంత్ సర్కార్..
- భూ రిజిస్ట్రేషన్లలో స్టాంప్ డ్యూటీ తగ్గింపు

**(నేటి ప్రభాత సూర్య-జనరల్ బ్యూరో)**



ఇప్పటికే మహిళలకు పలు వరాలు కురిపించిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా మరో శుభవార్త అందించింది. త్వరలో స్టాంప్ సవరణ బిల్లు-2025ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకురానుంది. దీని ద్వారా భూముల ధరలు సవరించబడతాయి. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే లక్ష్యంతో త్వరలో కొత్త స్టాంప్ సవరణ బిల్లు-2025ను తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఈ బిల్లులో భాగంగా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచించారు. ఈ నిర్ణయాల మధ్య, మహిళలకు ప్రత్యేకంగా స్టాంప్ డ్యూటీలో తగ్గింపు ఇవ్వాలని ప్రభుత్వం ఒక సంచలనాత్మక తీర్మానం చేసింది. ఇది మహిళా సాధికారతకు, వారి ఆర్థిక భద్రతకు దోహద పడుతుందని భావిస్తున్నారు. కొత్త స్టాంప్ సవరణ బిల్లు-2025 అమల్లోకి వస్తే.. స్టాంపు డ్యూటీ ఆస్తి విలువలో 6 శాతంగా విధించే అవకాశం ఉంది. ఈ మొత్తంలో రిజిస్ట్రేషన్, బదిలీ ఛార్జీలు కూడా చేర్చబడతాయి. ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలో ఆస్తి విలువలో 0.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా.. ఆస్తి ఇతరుల పేరిట బదిలీ చేసినప్పుడు, ఆస్తి విలువలో 1.5 శాతం బదిలీ సుంకం చెల్లించేలా చట్టంలో పొందుపరచనున్నారు. ఈ మార్పులు రియల్ ఎస్టేట్ రంగానికి, సాధారణ ప్రజలకు స్పష్టతను, స్థిరత్వాన్ని ఇస్తాయని అంచనా.

## మహిళలకు ప్రత్యేక రాయితీ..

ఈ నూతన విధానం ద్వారా మహిళలకు స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక రాయితీ లభించడం ఒక విప్లవాత్మక చర్యగా భావించవచ్చు. ఇది మహిళలు ఆస్తులను తమ పేరు మీద రిజిస్టర్ చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. తద్వారా వారికి ఆర్థిక భద్రతను, సామాజిక గుర్తింపును అందిస్తుంది. కుటుంబంలో మహిళల ప్రాధాన్యతను పెంచడంతో పాటు, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఇది అద్దం పడుతుంది. ఈ బిల్లు ద్వారా భూముల విలువలు వాస్తవ మార్కెట్‌కు దగ్గరగా వస్తాయి. ఇది రియల్ ఎస్టేట్ లావాదేవీలలో పారదర్శకతను పెంచుతుంది. అలాగే.. ప్రభుత్వానికి కూడా గణనీయమైన రెవెన్యూ సమకూరుతుంది. ఈ సంస్కరణలు తెలంగాణలో మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తాయి. ఇది దీర్ఘకాలికంగా సానుకూల ప్రభావాలను చూపుతుందని ఆశించవచ్చు.

# మాకు తొంబై సీట్లు

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డికి కనబడటం లేదని.. దీని మీద బీజేపీ చర్చకు సిద్ధమని.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దీనిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ మీద ఆరోపణలు చేసే ముందు వారు పునరాలోచన చేసుకోవాలని హితవుపలికారు. ఖర్గే, రేవంత్, కాంగ్రెస్ పెద్దలు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే ఏఐసీసీ అంటే ఆల్ ఇండియా చీటింగ్ కమిటీ అంటూ కామెంట్స్ చేశారు. త్వరలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి ప్రజలు 90 సీట్లు ఇవ్వబోతున్నారన్నారు. 'పార్టీ కోసం నేను చేసిన కృషికి దక్కిన గౌరవం ఇది. నాకు ఇచ్చింది పదవి కాదు.. కార్యకర్తకు దక్కిన గౌరవం. లక్షలాది మంది కార్యకర్తలకు దక్కిన గౌరవం ఇది' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నలభై ఐదు లక్షల మంది కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని తెలిపారు. ఎంతోమంది కార్యకర్తల త్యాగం ఉందన్నారు. దేశవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నిలబెట్టుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను మోసం చేశాయని మండిపడ్డారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన నిస్సహాయతను ఒప్పుకున్నారన్నారు. రైతాంగాన్ని మోసం చేస్తే వాళ్ల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్‌కు వచ్చిన సీట్లు రెండేనని ఎద్దేవా చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విరుచుకుపడ్డారు.

# స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏపీ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్‌లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# పే సీఎంగా రేవంత్ పేరు సంపాదించారు

మొదటిపేజీ తరువాయి..

చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. 72 గంటల సమయం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రిపేర్ అయ్యి రావాలన్నారు. పేటీఎం మాదిరి.. పే సీఎంగా రేవంత్ పేరు సంపాదించారని విమర్శించారు. రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగాఎగ్గొడుతోందని మండిపడ్డారు.అన్నదాతకు సున్నం పెట్టిందే కాంగ్రెస్ ప్రభుత్వమంటూ విరుచుకుపడ్డారు.రైతు సమస్యలపై చింతమడకు, కొండారెడ్డిపల్లె అయినా సరే.. రేవంత్‌రెడ్డితో చర్చకు రెడీ అని స్పష్టం చేశారు. నిజం ఒప్పుకోని వాడిని.. నటించే వాడిని రేవంత్ రెడ్డి అంటారు అంటూ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఉద్యోగాల కల్పనపై అశోక్ నగర్‌లో నిరుద్యోగుల మధ్య చర్చకు రావాలని సవాల్ చేశారు. నాలుగు వేల పెన్షన్, రూ. 2,500 కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. స్థానిక సంస్థల్లో సీఎం సొంత నియోజకవర్గంలో జెడ్పీటీసీ కూడా కాంగ్రెస్ గెలవదన్నారు. 'వందనా.. వాళ్ళ బొందనా? వంద సీట్లు కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది. వంద గెలవాలంటే..ముందు ప్రజలు ఓట్లు వేయాలి కదా. రేవంత్ రెడ్డి దండుపాళ్యం గ్యాంగ్ మాత్రమే తెలంగాణలో జోరు మీదుంది. గుడ్డలు ఊడదీస్తేనే ఇందిరమ్మ గొప్పతనం తెలుస్తుందని రేవంత్ చెప్పటం సిగ్గుచేటు. రేవంత్‌కు బేసిన్ తెలియదు.. బెండకాయ తెలియదు' అంటూ ఎద్దేవా చేశారు. ఎరువులు ఇవ్వటం చేతకాని వాడికి కేసీఆర్‌తో చర్చ ఎందుకని నిలదీశారు. ఏ రైతు, ఏ ఎద్దును అడిగినా వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆర్ అని చెప్తారన్నారు. వ్యవసాయం మాత్రమే కాదు.. మత్స్య సంపదను సృష్టించిందే కేసీఆర్ అని అన్నారు. హారతులు పట్టి ఆంధ్రాకు నీటిని పంపిందే కాంగ్రెస్ నేతలు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపాం. రేవంత్ రెడ్డి వచ్చాక నీళ్లను ఆంధ్రాకు, నిధులను ఢిల్లీకి పంపుతున్నారు. తన అనుచరులకు నియామకాలు ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం చేసినట్లు రైతులకు ఎక్కడా, ఎవరూ చేయలేదు. 70 లక్ష మంది రైతుల ఖాతాల్లో నిధులు జమచేశాం. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. రైతుకు పెట్టుబడి, ఉచిత విద్యుత్, వాగులు నిపింన ఘనత కూడా కేసీఆర్‌దే. రైతు చనిపోతే రూ.5 లక్షల బీమా ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో చెరువులను ధ్వంసం చేశారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు జీవం పోశాం. రూ.30 వేల కోట్ల విలువైన మత్స్య సంపద సృష్టించాం. రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా మార్చింది కేసీఆర్ కాదా?. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత వ్యవసాయ రంగానికి కేసీఆర్ చేసినంత ఎవరూ చేయలేదు. ఎరువుల పంపిణీ చేతకాని మీరు.. కేసీఆర్‌ను చర్చకు పిలుస్తారా?. యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎరువులు, విత్తనాల కోసం లైన్లలో చెప్పులు పెట్టడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే. ఆసిఫాబాద్ జిల్లాలో రైతులు ఎరువల కోసం యుద్ధాలు చేస్తున్నారు. ఆధార్‌కార్డు చూపిస్తే రైతుకు ఒక బస్తా యూరియా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చింది రేవంత్ రెడ్డి కాదా. వాగులు, వంకలు నింపిన ఘనత కేసీఆర్‌ది. బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ రైతు బీమా తీసుకొచ్చారు. ఆ రైతు బీమాను ఎగ్గొట్టింది రేవంత్ రెడ్డి కాదా?. కేసీఆర్ దేశంలోనే తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా మార్చారు. కిందికి నీళ్లను తీసుకెళ్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు హారతలు పట్టారు. గోదావరి, కృష్ణా నీటిని ఒడిసిపట్టి కోటి ఎకరాల మాగాణం చేసింది కేసీఆర్ కాదా?. ఇదంతా తెలంగాణ రైతాంగానికి తెలియదా అని కేటీఆర్ పేర్కొన్నారు.

# లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

మొదటిపేజీ తరువాయి..

చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయపరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువైనల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# మీరు సెకండ్ బెంచ్ లీడర్.. మీ జోక్యం అవసరం లేదు

మొదటిపేజీ తరువాయి..

స్పష్టంగా చూపిస్తుందన్నారు జగ్గారెడ్డి. కేసీఆర్ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా, పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ జాతీయ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ ఇద్దరి మధ్య రాజకీయ పోరు ఎప్పుడూ ఉంటుంది. కానీ వీరి మధ్యలో కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. అంతేకాదు కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు గతంలో ఆంధ్ర నాయకులు, ఆంధ్ర ప్రజలపై కూడా తీవ్ర విమర్శలు చేశారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఆంధ్రోళ్లను దొంగలని, నీళ్లను ఎత్తుకెళ్లారని ఎన్నో అన్నారని చెప్పారు. కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డిని ఎందుకు ఇంటికి పిలిచాడని పేర్కొన్నారు. ఈ విషయంలో కేసీఆర్ రాజకీయ వైఖరి ఏంటో స్పష్టంగా తెలుస్తుందని జగ్గారెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి సవాళ్లపై కేటీఆర్ ప్రెస్ మీట్‌లు రాజకీయంగా ఎలాంటి ప్రభావం చూపవన్నారు. కేటీఆర్ రాజకీయంగా రేవంత్‌తో సమానంగా తలపడాలంటే, బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదాను కేసీఆర్ నుంచి తీసుకుని మాట్లాడాలని జగ్గారెడ్డి అన్నారు. మరోవైపు తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించినట్లు గుర్తు చేశారు జగ్గారెడ్డి. సోనియా గాంధీ ఉద్యమకారులపై ఒక్క బుల్లెట్ కూడా పడకూడదని చెప్పారని, కేసీఆర్‌ను నిమ్స్‌లో చేర్చి, ఉద్యమానికి మద్దతు ఇచ్చింది కూడా కాంగ్రెస్ అని వెల్లడించారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీనేనని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# అమర్‌నాథ్ మార్గంలో ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

చోటుచేసుకుంది. క్షతగాత్రులను రాంబన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. యాత్రికులు అల్పాహారం చేయడం కోసం చందర్‌కోట్ వద్ద వాహనాలు నిలిపిఉంచారు. అప్పుడే ఒక బస్సు నియంత్రణ కోల్పోయి, ఆగిఉన్న వాటిని ఢీకొట్టింది. దాంతో వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో యాత్రికులు గాయపడ్డారు. ప్రమాదం జరిగి నప్పటికీ బాధితుల్లో ఎక్కువమంది యాత్రను కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని రాంబన్ పోలీసు ఉన్నతాధికారి కుల్బీర్‌సింగ్ వెల్లడించారు. అయితే కొందరికి గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు ఆగిపోవాల్సి వచ్చిందని చెప్పారు. ఇక దెబ్బతిన్న బస్సులను మార్చడంతో యాత్ర ప్రారంభమైనట్లు- చెప్పారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైంది. కట్టుదిట్టమైన భద్రత మధ్య 5,880 మందికి పైగా భక్తుల తొలి బ్యాచ్ బుధవారం జమ్ము నుంచి బయల్దేరింది. సాధారణంగా యాత్రికులు పహల్గాం మార్గంతో పాటు- బాల్తాల్ మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ రెండు మార్గాలను ఇప్పటికే 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఈసారి భద్రతను మరింత పటిష్ఠం చేసినట్లు- జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వెల్లడించారు.

# వీరి కథే వేరు!

మొదటిపేజీ తరువాయి..

చేయూతగా స్వయం ఉపాధి పథకాల క్రింద ప్రభుత్వం సింగల్ విండో అనుమతు, రుణాలు, సబ్సిడీలు వంటి అవకాశాలను కల్పిస్తుంది. కొందరు అతి తెలివి పరులు సరిగ్గా ఇదే లొసుగును అడ్డం పెట్టుకొని అక్రమ మార్గాన లబ్ది పొందుతున్నారు. డైరీ ఫాములంటూ భారీ అక్రమ నిర్మాణాలు చేసి ఇల్లీగల్ దందాలు చేసేవారు కొందరైతే, అగ్రికల్చర్ ఫామింగ్ పేరుతో అనుమతులు లేకుండా ఫామ్ హౌస్ నిర్మాణాలు చేసి రేవ్ పార్టీలతో అసాంఘిక కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. వీటిని ఏ ఉద్దేశంతో ఇచ్చారు ఆ ఉద్దేశం ప్రకారం అక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయా అన్న నిఘా పోలీసు శాఖ వారితోపాటు సంబంధిత ప్రభుత్వశాఖ అధికార్లు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. స్వయం ఉపాధిపేరుతో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పసుమముల రెవిన్యూ పరిధిలో కొందరు అక్రమార్కులు భారీ అక్రమ షెడ్డులను చేపట్టారు. చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని డైరీ ఫామ్ ఏర్పాటు చేస్తున్నామని మున్సిపాలిటీ అధికారులను పక్క దారి పట్టిస్తూ.. అక్రమాలకు పాల్పడుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే పైకి కనిపించేది డైరీ ఫామ్ లే అయినా లోపల మాత్రం ఇల్లీగల్, కమర్షియల్ దందాలు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కొందరు యువత పెడదారిన పడుతూ సొంత భూముల్లో అగ్రికల్చర్ ఫామింగ్ అని అనుమతులు లేకుండా ఫామ్ హౌసులు నిర్మించి రేవు పార్టీలను నిర్వహిస్తూ అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారు. పెద్ద అంబర్ పేట్ నగర శివారు ప్రాంతం కావడంతో ఇలాంటి దందాలు అధికంగా జరుగుతున్నాయి. ఔటర్ రింగురోడ్డుకు అనుకొని ఏఎల్ నగర్లో మున్సిపల్ అధికారులకు తెలిసి కూడా అక్రమంగా ఫామ్ హౌజ్ నిర్మాణం జరుగుతున్నా అధికారులు మాత్రం కాసులు దండుకొని కన్నెత్తి చూడడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు నోటీసులు ఇచ్చామని చెపుతున్నా.. అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదని స్థానికంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా..మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా పరీక్షలు వాయిదా

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లొమా ఇన్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల ఏడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- గతంలో ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా ఈ పరీక్షలను వాయిదా వేసినట్లు- చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష కేంద్రం, సమయంలో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.



## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

**మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుండటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురుగు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలన్నారు.

## ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి

**రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ :** ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు- పేర్కొన్నారు. వీఆర్వో, వీఆర్ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

## ఎన్నికల హామీలను అమలు చేయండి

**ఆరు నెలలు దాటినా చిత్తశుద్ధి ఏదీద.. సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ లేఖ**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం తక్షణమే వాటిని అమలు చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని .రామచందర్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ-లను నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. 100 రోజుల్లో 6 గ్యారంటీ-లు అమలు చేసి తీరుతామని చెప్పి.. 600 రోజులైనా అమలు చేయలేదని విమర్శించారు. 6 గ్యారంటీ-ల్లో భాగంగా 63 అనుబంధ హామీలను ప్రకటిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా కరపత్రాలు పంచారని ఎద్దేవా చేశారు. అన్ని వార్తా పత్రికల్లో మొదటి పేజీల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయలేదన్నారు. తమను మోసం చేశారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

## పనివేళలను సవరించిన ప్రభుత్వం

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## దుర్గాబాయ్ దేశముఖ్ మహిళాసభ ఒకేషనల్ కోర్సులకు దరఖాస్తులు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ , ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 15వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6805895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## డెడ్ అయిన పార్టీ డెడ్‌లైన్లు పెట్టడమేంటి?

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ సీతక్క**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



కేటీఆర్ గుర్తింపు సమస్యతో బాధపడుతున్నాడని, ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కావడం లేదని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లో చర్చిద్దాం రా అంటే...ప్రెస్ క్లబ్ కు రమ్మనడం ఏంటని మంత్రి సీతక్క సెటైర్ వేశారు. మంత్రి సీతక్క ప్రజా భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీ-ఆర్ స్పందించిన తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కు కేటీ-ఆర్ కు అర్థం కానట్లు- ఉందని, విదేశాలలో ఉన్న కేటీఆర్ తెలంగాణకు వచ్చినట్లు- చెప్పేందుకే ప్రెస్ మీట్ పెట్టినట్టుగా ఉందన్నారు. ప్రజలు ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్నది ప్రెస్‌క్లబ్ లో చర్చించడానికి కాదని, అసెంబ్లీలో చర్చించ మంటే.. ప్రెస్ క్లబ్ కు రావాలని కోరడం ఏంటని ఆమె అన్నారు. 72 గంటల డె÷-లడైన్ అంటూ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నాడని, డెడ్ అయిన పార్టీ డెడ్ లైన్ పెట్టడం విడ్డూరంగా ఉందని, నీ సొంత చెల్లే ..నిన్ను నాయకునిగా గుర్తించడం లేదని, ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రాడా... సమస్యల పై చర్చిందాం రా అంటే భయమెందుకు అని ఆమె ప్రశ్నించారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

- ఒకే వేదికను పంచుకున్న ఠాక్రే సోదరులు
- దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ
- ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన

**ముంబై- నేటి ప్రభాత సూర్య :**



మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# భారీ వరదలతో హిమాచల్ అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్

**సిమ్లా- నేటి ప్రభాత సూర్య :**







హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొన సాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్ సెంటర్ ప్రాథమిక అంచనాల ప్రకారం, భారీ వర్షాల వల్ల కలిగిన నష్టం రూ.541 కోట్లుగా అంచనా వేయగా, వాస్తవ నష్టాలు రూ.700 కోట్లకు దగ్గరగా ఉండవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నష్టానికి సంబంధించి ఇంకా నివేదికలు వస్తున్నాయి. అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. కాంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో ఆదివారం అతి భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని స్థానిక వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఇవాళ, సోమ, మంగళవారాల్లో ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, చంబా, సోలన్, సిమ్లా, కులు జిల్లాలకు కూడా ఆరంజ్ అలర్ట్స్ జారీ చేశారు. ఆరంజ్ అలర్ట్ తీవ్రమైన వాతావరణ ముప్పును సూచిస్తుంది. జిల్లాల వారీగా మృతుల సంఖ్య వివరాలు చూస్తే, మండిలో డజనుకు పైగా చనిపోగా, 40 మంది తప్పిపోయినట్లు- సమాచారం. కాంగ్రా జిల్లాలో 13 మంది మరణించారు. చంబా జిల్లాలో 6 గురు, సిమ్లా జిల్లాలో 5 మంది, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కిన్నౌర్, కులు, లాహౌల్ స్పితి, సిర్మౌర్, సోలన్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. ఇప్పటికే పలు మార్లు రెడ్, ఆరంజ్ రెయిన్ అలర్ట్స్ జారీ చేశారు.

# అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు.. మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు.. అసెంబ్లీలో సరైన వేదిక
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**




ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

# భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

- పరాయి మగాడి మోజులో హత్యలు
- బాచుపల్లిలో మరో ఘటన వెలుగులోకి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.



## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

**పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని.. తన మాటలు నమ్మకపోతే రాసి పెట్టుకోవాలని విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్

**వరంగల్- నేటి ప్రభాత సూర్య :** మంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. అలాగే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

**యాదగిరిగుట్ట- నేటి ప్రభాత సూర్య :** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది.తొలుత వైకుంఠద్వారం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు.ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.



# సంపాదకీయం

## ఆర్థిక వైఫల్యాలకు చికిత్స లేదా ?

బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారంతా విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. దేశంలోనే ఉన్న మరికొందరు ఎగవేతదారులు రాజకీయాలను అడ్డం పెట్టుకుని దర్జాగా బతికేస్తున్నారు. రాజకీయాల్లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్న వారు పదవులు వెలగబెడుతున్నారు. రాష్ట్రాల వనరులను లూటీ చేసిన వారు,దేశ సంపదను లూటీ చేసిన వారు పదవులతో మనలను పాలిస్తున్నారు. రాజకీయ నాయకుల, వ్యాపారుల అవినీతి కారణంగా దేశ వనరులు దెబ్బతింటున్నాయి. ఖజానా ఖాళీ అవుతోంది. వారి జీత భత్యాలు, వారి విలాసాల కారణంగా లక్షల కోట్లు ఏటా వృధా అవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులను మేపడానికి అవుతున్న లెక్కలు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. అధికారం, దర్పం అనుభవించడానికే చాలామంది రాజకీయాల్లో ఆసక్తి చూపుతు న్నారు. కానీ సామాన్యులు, ఓట్లేసిన వారు మాత్రం అడుక్కునే పరిస్థితి కల్పించి వారికి బిచ్చమేస్తున్నారు. కిలోరూపాయి బియ్యం, పెన్షన్ల పందేరాలతో పాలనను చేస్తున్నట్లు భ్రమింప చేస్తున్నారు. అవినీతి, అక్రమాల కట్టడి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అనేక అక్రమాలు వెలుగుచూస్తున్నా..అరికట్టడంలో విఫలం అవుతున్నారు. అత్యాచారాలు, హత్యలు పెరుగుతున్నాయి.

ముఖ్యంగా ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక అశ్లీలత పెరిగిపోయింది. అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టడం లేదు. పాన్, గుట్కా, మందులకు సంబంధించి ప్రకటనలు యదేచ్ఛగా టీవీల్లో వచ్చే స్తున్నాయి. అశ్లీల ప్రకటనలు కూడా యువతను పెడదారి పట్టిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఇటీవలి కాలం వరకు లోన్ యాప్ వాళ్లు చేసిన హింసాకాండ అంతా ఇంతాకాదు. వడ్డీలతో డబ్బులు సంపాదించాలనుకున్న వారు ఇలా ఏర్పాటు చేసి ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న తీరును చూశాం. ఇక దేశంలో విరివిగా రుణాలు ఇచ్చి, ఉపాధిరంగాలను ప్రోత్సహిస్తే యువత సమస్య తీరేది. నిరుద్యోగులకు ఉపాధి దక్కేది. భారతీయ బ్యాంకులు సామాన్యులకు రుణాలు ఇవ్వండంలో ఎంత కఠినంగా ఉంటున్నాయో వేరుగా చెప్పనక్కర లేదు. సూటుబూటు వేసుకుని వచ్చే వారికి అప్పనంగా వేలకోట్లు కట్టబెట్టి రుణాలు ఇస్తున్న బ్యాంకులు.. సామాన్యులకు మాత్రం లక్ష ఇవాలంటే సవాలక్ష కొర్రీలు పెడుతున్నాయి. మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు ఇలాగే బ్యాంకులకు వేలకోట్లు ఎగవేసి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ *11* ఏళ్ల పాలనలో వీరిని పట్టుకుని తీసుకుని రావడంలో పూర్తిగా విఫలం అయ్యారు.

నిజానికి మన బ్యాంకులు సులభంగా పేద, మధ్య తరగతి ప్రజలకు రుణాలు ఇచ్చినట్లయితే ఉపాధి రంగం బలపడేది. పెట్టుబడుల కోసం విదేశాల చుట్టూ తిరగాల్సిన అవసరం వచ్చేది కాదు. లక్షల కోట్లు ఎగవేసిన మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారిని ఏమీ చేయలేక బ్యాక్లరు చేతులెత్తేస్తు న్నారు. రాయపాటి సాంబ శివరావు లాంటి రాజకీయవేత్తలు వందల కోట్లు ఎగవేసినా కిమ్మనరు. నిజానికి ఏళ్ల తరబడి బ్యాంకుల్లో అకౌంట్లు పెట్టి నడుపుతున్న సామాన్యుల అవసరాలను గుర్తించ డంలో బ్యాంకులు పూర్తిగా విఫలమయ్యాయని చెప్పాలి. ప్రధాని ప్రవేశ పెట్టిన రుణ పథకాలు కూడా సామాన్యులందరికీ అందడం లేదు. అలాగే ప్రజలు కూడా ఇచ్చిన రుణాలు చెల్లించాలన్న శ్రద్ద కనబర్చకపోవడం కూడా ప్రధాన కారణంగా చూడాలి. రుణమిస్తే ఎగవేయవచ్చున్న ఆలోచన కూడాప్రజల్లో బాగా బలపడిపోయింది. అందుకే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి వారిని లోబర్చుకుంటు న్నారు. రుణాల పేరుతో వారిని జలగల్లా పీలుస్తున్నారు.ఎటువంటి ష్యూరిటీ లేకుండా మన గురించి తెలియకుండా.. కనీసం ముఖం చూడకుండా లోన్ ఇస్తామంటే ఎవరు కాదంటారు? అవసరం ఉన్నా లేకున్నా తీసుకుంటారు! కానీ, ఆ తరువాతే అసలు సినిమా మొదలవుతుంది. ఫోన్లలోనే బెదిరింపులు, వేధింపులు వస్తుంటాయి.

అప్పుల యాప్‌ల వలలో చిక్కుకున్నట్లే! అసలుకు ఎన్నో రెట్లు వడ్డీ కట్టిన వారు కొందరయితే... డబ్బులు కట్టలేక... పరువు పోతోందనే ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు మరికొందరు! దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల ప్రజలు అప్పుల యాప్‌ల బారిన పడ్డారని.. పెరుగుతన్న బాధితులు సంఖ్యను బట్టి అర్థం చేసుకోవచ్చు. కరోనా కారణంగా చాలామంది ఉద్యోగాలు పోయి..ఉపాధి కూలిపోయి...చేతుల్లో డబ్బులు లేక ఇలాంటి యాప్‌లను ఆశ్రయించరు.చేస్తున్న ఉద్యోగాలు ఊడిపోవడంతో... అప్పు ఇచ్చే వారికోసం చాలామంది ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇలాంటి వారినే అప్పుల యాప్‌లు వలలో వేసుకుంటున్నాయి. ష్యూరిటీలేదంటూనే... నిబంధనల్లో భాగంగా ఫోన్‌లోని కాంటాక్ట్స్ మొత్తం 'యాక్సెస్' తీసుకుంటాయి. అలా తమ వలలో చిక్కుకున్న వారిని వడ్డీ మీద వడ్డీ లాగుతారు. కట్టలేని పరిస్థితి వస్తే... ఫోన్లు చేసి వేధిస్తారు. బెదిరిస్తారు. అప్పు తీసుకున్న వారి ఫోన్లలోని కాంటాక్ట్స్‌కు మెసేజ్‌లు పంపిస్తారు. జాతీయ బ్యాంకుల అండ లేకపోవడంతో రుణ యాప్ నుంచి అప్పు తీసుకుని... ఎంతోమంది ఊబిలో కూరుకు పోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై లాంటి నగరాలు కేంద్రంగా ఎన్నెన్నో యాప్‌లు పుట్టుకొస్తు న్నాయి. ఈ యాప్‌లు... చైనాకు చెందినవిగా పోలీసులు చెబుతున్నారు. కొందరు దేశంలోని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, రుణాలిస్తున్నట్లు సైబర్ పోలీసులు అనుమానిస్తున్నారు. మరి కొందరు ఆర్బీఐ మార్గదర్శకాలను పట్టించుకోకుండా అధిక వడ్డీలు వసూలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడమే గాకుండా బ్యాంకుల రుణ పద్దతిని ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్చాలి. బ్యాంకులు ప్రజల డబ్బుతో పెద్దలకు దోచిపెట్టడం గాకుండా బతికేందుకు అసవరమైన విధంగా రుణాలు ఇవ్వగలగాలి.

# మసూద్ అజహర్, హఫీజ్ సయీద్‌లు ఎక్కడ ?

**లాహోర్, నేటి ప్రభాత సూర్య :**

మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైషే మహ్మద్ ముఠా అధినేత మసూద్ అజార్, లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌లు ఎక్కడున్నారో చెప్పాలని ఆ దేశ మాజీ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో అన్నారు. వీరు పాకిస్థాన్‌లో స్వేచ్ఛగా తిరుగుతు న్నారని భారత్ ఎన్నిసార్లు చెబుతున్నా.. పాక్ మాత్రం దాన్ని అంగీకరించట్లేదు. తాజాగా బిలావల్ భుట్టో కూడా మరోసారి అబద్దాలతో ముందుకు వచ్చి అమాయకత్వం నటించారు. మసూద్ ఎక్కడున్నాడో తమకు తెలియదని అంటున్నారు. అతడు పాక్‌లో ఎక్కుడున్నాడో భారత్ చెబితే సంతోషంగా అరెస్టు చేస్తామంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బిలావల్ భుట్టో ఈ వ్యాఖ్యలు చేశారు. హాఫీజ్ సయీద్ స్వేచ్ఛగా తిరుగుతున్నాడంటూ వస్తున్న వార్తలు అవాస్తవం. అతడు పాక్ కస్టడీలోనే ఉన్నాడు. ఇక, మసూద్ అజార్ విషయానికొస్తే అతడు ఎక్కుడున్నాడో మేం గుర్తించలేకపోతున్నాం. అరెస్టు చేయలేకపోతున్నాం. గతంలో జరిగిన కొన్ని ఘటనలను గుర్తుచేసుకుంటే.. బహుశా అతడు




అఫ్గానిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నాం. ఒకవేళ అతడు పాక్ గడ్డ పైనే ఉన్నట్లు- భారత ప్రభుత్వం మాకు కచ్చితమైన సమాచారం ఇస్తే.. మేం సంతోషంగా అతడిని అరెస్టు చేస్తాం. కానీ, న్యూఢిల్లీ ఆ వివరాలు ఇవ్వదని అంటూ భుట్టో ఆరోపణలు చేశారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా చేపట్టిన సంగతి తెలిసిందే. పాక్, పీఓకేలోని జైషే, లష్కరే ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఉగ్రముఠాల ప్రధాన కార్యాలయాలు ధ్వంసమయ్యాయి. అంతేకాదు.. భారత్ దాడుల్లో తమ కుటుంబంలో 10 మంది చనిపోయారని మసూద్ అజార్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల వేళ.. భుట్టో తాజాగా చేసిన వ్యాఖ్యలు దాయాది ద్వంద్వవైఖరికి అద్దం పడుతున్నాయి. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా అధినేత అయిన మసూద్.. భారత్‌లో పలు భీకర దాడులకు సూత్రధారి. 1995లో భారత్ అతడిని అరెస్టు చేసింది. అయితే, 1999లో కొందరు ఉగ్రవాదులు విమానాన్ని హైజాక్ చేసి అతడిని విడిపించుకున్నారు. ఆ తర్వాత అతడు జైషేను స్థాపించాడు. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి, 2008లో ముంబయిలో జరిగిన బాంబు పేలుళ్లలోనూ ఇతడి ప్రమేయం ఉంది. 2019లో మసూద్‌ను ఐరాస అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. అయినా అతడిని అప్పగించడంలో పాక్ మెలికలు పెడుతునే ఉంది.

# వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు



ఎనిమి ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత

**భోపాల్- నేటి ప్రభాత సూర్య :**

దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీ వుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటుంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటుంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

# అతనిదంతా క్రిమినల్ మనస్తత్వం

క్రికెటర్ షమీపై మాజీ భార్య హసీన్ జహాన్



**కోల్‌కతా- నేటి ప్రభాత సూర్య :**

టీమ్‌ఇండియా సీనియర్ బౌలర్ మహ్మద్ షమీపై అతడి మాజీ భార్య హసీన్ జహాన్ సంచలన ఆరోపణలు చేశారు. అతడో కర్కశ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని దుయ్యబట్టారు. ఇటీవల విడాకుల సందర్భంగా తనకు ఇచ్చే భరణం సరిపోదని ఆమె తెలిపింది. తాజాగా అతడు వ్యక్తిత్వం లేని, క్రూరమైన మనస్తత్వం కలిగిన వాడని, అందుకే తనను ఎంతగానో వేధించాడని ఆమె ఆరోపించారు. వీరి విడాకుల కేసుకు సంబంధించి ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2018లో హసీన్ అతడిపై గృహహింస కేసు పెట్టింది. దీనిపై కొన్నేళ్లుగా విచారణ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇటీవల హసీన్, ఆమె కుమార్తె సంరక్షణ కోసం రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని షమీని కలకత్తా హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో షమీని విమర్శిస్తూ హసీన్ జహాన్ ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. గత ఏడేళ్లుగా మన మధ్య న్యాయపోరాటం జరుగుతోంది. నీ క్యారెక్టర్ లేనితనం, దురాశ, క్రూరమైన మనస్తత్వంతో సొంత కుటుంబాన్నే చేజేతులా నాశనం చేశావ్. మమ్మల్ని చంపడానికి, మా పరువు తీసి వేధించడానికి, నన్ను ఓడించడానికి నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బు ఇచ్చి ఉంటావ్. దానివల్ల నువ్వు ఏమైనా సాధించావా? పురుషాధిక్య సమాజంలో నాపై నిందలేసి నువ్వు మద్దతు కూడగట్టు-గలవేమో..! కానీ, ఏదో ఒకరోజు నీకు కూడా కష్టకాలం మొదలవుతుంది. అప్పుడు నీకు అండగా నిలిచినవాళ్లే నిన్ను తరిమేస్తారు. చట్టంపై నాకు నమ్మకం ఉందని షమీని ఆమె దుయ్యబట్టారు. క్రిమినల్స్, వేశ్యలకు నువ్వు ఇచ్చిన డబ్బును.. మన కుమార్తె చదువు కోసం వెచ్చించి ఉంటే, మన భవిష్యత్తు కోసం ఉపయోగించి ఉంటే ఇప్పుడు మన జీవితం ఎంతో బాగుండేది. మనమంతా ఎంతో మర్యాదగా జీవించేవాళ్లం అంటూ హసీన్ జహాన్ రాసుకొచ్చారు. నాకు ఆ భగవంతుడు ఎంత ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడో చూడు. నిజం కోసం నేను ఏళ్లతరబడి పోరాడుతూనే ఉన్నాను... ఉంటాను కూడా. అందుకే, నువ్వు ఎంతమంది క్రిమినల్స్‌తో చేతులు కలిపినా నన్ను ఏమీ చేయలేకపోతున్నావ్. ఈ 2014లో హసీన్‌తో షమీకి వివాహమైంది. వీరికి కుమార్తె జన్మించింది. అయితే, ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు.



# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

### జూలై5న రచయిత జయంతి

**నేటి ప్రభాత సూర్య - ఇంటర్‌నెట్ డెస్క్:**

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపంలోని మోగులూరు గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. వీరి విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. వీరిది దేశభక్తుల కుటుంబం. తండ్రి స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. పేదరికంతో చినిగిన బట్టలు వేసుకున్నందుకు తరగతి గదిలో జరిగిన అవమానాల కారణంగా 8వ తరగతి అభ్యసిస్తున్నప్పుడు మధ్యలోనే చదువు ఆపివేశారు. బతుకు పోరాటం కోసం కూలీగా పనిచేశారు. తిండి కోసం సైన్యంలో చేరారు. 1948లో వివాహం అనంతరం తెనాలి చేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేశారు. కొన్నాళ్ళ తర్వాత ఒక పత్రికకు ఉపసంపాదకుడుగా పనిచేశారు. ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్ళు ఒక కంపెనీలో సేల్స్‌మన్‌గా, ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో కళాకారునిగా చేరినారు.పేదరికం నుంచి జ్ఞానపీఠ్ అవార్డు వరకు అతను సాగించిన జీవన సమరం ఎన్నో మలుపులు తిరిగింది.భరద్వాజ తన తొలి కథను 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం అధికంగా ఉన్నది. చిన్నప్పుడు తాను పడ్డ కష్టాలు, బాధలు రావూరి రచనల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన రచనలో సాహిత్యమే కాదు, సాంఘిక విలువలూ కనిపిస్తాయి. రావూరి భరద్వాజను నిలబెట్టే రచనల్లో అతి ముఖ్యమైనది పాకుడురాళ్లు నవల. భారత దేశపు అత్యున్నత సాహితీ పురస్కారం 'జ్ఞానపీఠ అవార్డు' అందుకున్న మూడవ తెలుగు సాహిత్య దిగ్గజం డాక్టర్ రావూరి భరద్వాజ. ఆయన కలం నుండి జాలువారిన అద్భుత సంచలన నవల 'పాకుడు రాళ్ళు' ఏప్రిల్ 17, 2013న ఈయనకు ప్రకటించబడ్డ జ్ఞానపీఠ్ అవార్డు తెలుగు సాహిత్యానికే గర్వకారణం. విశ్వనాథ సత్యనారాయణ, సి.నారాయణరెడ్డిల సరసన ఇతన్ని ఈ అవార్డు చేర్చినను రచనా ప్రపంచంలో ఇతని శైలి మాత్రం అంతకంటె గొప్పది.

# భూసమీకరణ ద్వారా మరో 20వేల ఎకరాలు

- స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం
- ఇందుకోసం 10వేల ఎకరాలు కేటాయింపు
- నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ
- ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ
- కిమ్స్ మెడకల్ కాలేజీ సహా 16 సంస్థలకు 65 ఎకరాలు
- చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డిఎ సమావేశంలో ఆమోదం



**నేటి ప్రభాత సూర్య, ఇంటర్‌నెట్ డెస్క్:**

రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ఎఫ్‌పీగా పిలిచేందుకు ఆమోదం ఇచ్చారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవుతుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీక రణకు వెళ్తున్నట్లు- తెలిపారు. అమరావతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథా రిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. ఈ భేటీకి పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ- గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ- ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4, తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20, 494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలపగా.. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ- రెసిడెన్షియల్ జోన్, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు ఆమోదం తెలిపింది. ఇక, అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ- ఆమోదం తెలిపింది. మందడం, తూళ్లురు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ పక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు సీఆర్డీఏ అథారిటీ- పర్మిషన్ ఇచ్చింది. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేసింది. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం తెలిపింది. అయితే, సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజుల స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించడానికి ఆమోదం లభించింది. మందడం, తుళ్లూరు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనుల కోసం ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ పక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ- తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ- ఆమోదం ఇచ్చింది. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లైన్ల ఆర్వోబీ నిర్మాణానికి ఆమోదం లభించింది.



# టెక్సాస్‌లో భారీ వర్షాలతో వరదలు

### 24మంది మృతి ..30మంది బాలికల గల్లంతు

**నేటి ప్రభాత సూర్య, ఇంటర్‌నెట్ డెస్క్:**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వరదలు సంభవించాయి. టెక్సాస్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నదులు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. టెక్సాస్ వరదలు ముంచెత్తడంతో ప్రజలు విలవిలలాడి పోతున్నారు. భారీ వరదలు విలయతాండవం సృష్టించడంతో 24 మంది మృతి చెందారు. 30 మంది బాలికలు గల్లంతైనట్టు సమాచారం. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గ్వాడాలు పే నది ఉప్పొంగ ప్రవహిస్తుండడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మందికి పైగా బాలికలు గల్లంతయ్యారు. వీరికోసం రెస్క్యూ సిబ్బంది ముమ్మరంగా గాలిస్తున్నారు. వర్షాల కారణంగా హంట్ ప్రాంతంలోని గ్వాడాలుపే నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనేక నివాసాలు నీట మునిగాయి. వీధుల్లోకి భారీగా వరద నీరు చేరింది. ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు. వరదల్లో చిక్కుకున్న దాదాపు 200 మందికి పైగా ప్రజలను రక్షించారు. గ్వాడాలుపే నదీ తీరంలో ఉన్న ప్రముఖ క్రిస్టియన్ క్యాంప్‌లో వేసవి శిక్షణాశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను వరదలు ముంచెత్తడంతో ఇందులో దాదాపు 23-25 మంది బాలికలు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ బాలికల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వారి ఆచూకీ తెలియజేయాలంటూ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు షేర్ చేస్తున్నారు. మరోవైపు, బాలికల కోసం అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. పడవలు, హెలికాప్టర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# జులై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి.**

**మెప్మా రిసోర్స్ పర్సన్ కార్మికులకు రూ 26000 వేల వేతనం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు.**



ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ 26,000 వేలు ఇవ్వాలని ప్రతి కార్మికులకు పి ఎఫ్, ఈఎస్ ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, కార్మికులు మరణిస్తే దహనం మట్టి ఖర్చులు రూ 30000 వేలు ఇవ్వాలని, కొత్తగా నియమించుకున్న కార్మికులకు పాత కార్మికులతో సమానంగా రూ 16600వేతనం చెల్లించాలని, అందరికి వారాంతపు సెలవులు ఇవ్వాలి, మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, సిఐటియు మున్సిపల్ కన్వీనర్ చింతపల్లి ఎల్లేష డిమాండ్ చేశారు.

ఉప్మా రిసోర్స్ పర్సన్ ఇబ్రహీంపట్నం డ్వాక్రా సంఘాల కోసం పనిచేస్తున్న ఆర్పీలకు కనీస వేతనం 61 జీవో ప్రకారం 26,000 వేలు నిర్ణయించాలని, రెగ్యులర్ గా వేతనాలు వారి వ్యక్తిగత ఖాతాలో వేయాలని, ఆర్పి లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సౌకర్యం కల్పించాలని ఆర్పీల సమస్యలపై పరిష్కరించాలని, మున్సిపల్ వర్కర్స్ సమస్య లపై, ఆర్పీ సమస్య పై ఈనెల జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు యాచారం మండల కన్వీనర్ చందు నాయక్ , మున్సిపల్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య, కార్య దర్శి బండారి యాదయ్య,భాగ్య,సప్న,అండాలు జంగమ్మ, శివరాజమ్మ, శమంత, బుగ్గమ్మ, కలమ్మ,కుమార్, కములమ్మ పాల్గొన్నారు.

# యర్రగుంట్ల-కడప మార్గంలో రైళ్లలో ఈగల్, రైల్వే, ఆర్.పి.ఎఫ్, పోలీసు, డాగ్ స్క్వాడ్ టీం లతో తనిఖీలు

**గంజాయి, నిషేధిత మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**





కడప బ్యూరో నేటి ప్రభాత సూర్య జూలై 5 :

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ఐ.జి ఆకే రవికృష్ణ ఉత్తర్వుల మేరకు కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఎర్రగుంట్ల - కడప మార్గంలో ముంబై నుండి చెన్నై ఎగ్మోర్ వెళుతున్న రైలులో కడప మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఈ.బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో ఈగల్, రైల్వే జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్, స్పెషల్ పార్టీ, పోలీసు, డాగ్ స్క్వాడ్ టీం లతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి మాట్లాడుతూ జనరల్ బోగి నుండి ఏ.సి బోగీలను అన్నింటిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు, అక్రమ రవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972 ఏర్పాటు చేశారని, ఈ నెంబర్ కు సమాచారం అందిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీలలో కడప వన్ టౌన్ ఎస్.ఐ అమర్ నాథ్ రెడ్డి, కడప రైల్వే ఎస్.ఐ సునీల్ కుమార్ రెడ్డి, స్పెషల్ పార్టీ, ఈగల్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూనోసిస్ డే సందర్భంగా ర్యాబిస్ నివారణ టీకాలు

ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూన్5)

జూనోసిన్ డే సందర్భంగా జులై 6 న తెలంగాణ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఇబ్రహీంపట్నం అధ్వర్వంలో ఇబ్రహీంపట్నం పశువైద్యశాలయందు ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 1-00 గంటల వరకు కుక్కలకు, పెంపుడు పిల్లులకు ఉచితంగా ర్యాబిస్ టీకాలు వేస్తున్నామని ఇబ్రహీంపట్నం సహాయ సంచాంకులు శ్రీమతి డాక్టర్ వసంతకుమారి, పశువైద్యాధికారులు డాక్టర్ అనందరెడ్డి, డాక్టర్ సరిత తెలిపారు. ఈ అవకాశాన్ని పెంపుడు జంతువుల పెంపకందారులు వినియోగించుకొవాలని తెలిపారు.

# మంత్రి గడ్డం వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్ద రామచందర్ ఉడ్నాల కొమురయ్య**



మందమర్రి నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 5.

చెన్నూర్ ఎమ్మెల్యే గనుల కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవాస్తవాలైన ఆరోపణలు చేస్తూ నిరంతరం అవాకులు చవాకులు టిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే ఊరుకునేది లేదు అందుకు.తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ ఉట్నాల కొమురయ్య. చెన్నూరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి గడ్డం వివేక్ అవినీతికి ఆమడ దూరంలో ఉంటాడని హయాంలో అవి నీతి జరగనివ్వడని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు ఆరో పించినట్లుగా మందమర్రి పట్టణంలో రైతులకు యూరియా కొరత లేదని ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వలు సరిపడా ఉన్నాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క నిరుపేద కుటుం బానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తొమ్మిది రోజుల్లో రాష్ట్రంలోని రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ చూస్తూ కూడా గనుల శాఖ మంత్రి గడ్డం వెంకటస్వామిని ప్రభుత్వాన్ని విమర్శించడం టిఆర్ఎస్ పార్టీ వాళ్ళది అవగాహన లేమి తనమని ఇకముందు మంత్రి గారిపై ఎలాంటి నిరూపించలేని ఆరోపణలు చేస్తే ఊరుకు నేది లేదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమల మనోహర్రావు ఎక్స్ ఎంపీటీసీ రాజయ్య దుర్గం కుమార్ ఎండి తాజ్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఏరులై పారుతున్న మత్తులో ఆగమవుతున్న కుటుంబాలు

**బలైపోతున్న బడుగు, బలహీన వర్గాల జీవులు.**

**సోద్యంగా చూస్తున్న ప్రభుత్వం,అధికార యంత్రాంగం.**

**తమ కుటుంబాలను కాపాడుకోవడం కోసం పోరు బాట పట్టాలి.**

**ప్రజలకు సీపీఎం పిలుపు**



మంచిర్యాల జిల్లానేటి ప్రభాత సూర్య.ప్రతినిధి. జులై 5:

మంచి నీళ్లకు కరువున్నది కానీ మత్తుకు కరువు లేదన్నట్లుగా ఉన్నది.జిల్లాలో మద్యం,గుడుంబా, గంజాయి మత్తుకు వయస్సుతో సంబందం లేకుండా బానిసలైపోయి ఆత్మహత్యలు,హత్యలకు,అనారోగ్యాలకు,ప్రమాదాలకు గురై అనేక మంది చనిపోవడం జరుగుతుంది. ఈ మత్తు తలకెక్కి రక్త సంబంధీకులే తమ కుటుంబ సభ్యులను చంపుకోవడం జరుగుతుంది. ఈ మహమ్మారి మత్తుతో తేది:3/7/2025 ఒక్క రోజే జిల్లాలో రెండు సంఘటనలు జరిగి ఇద్దరు చనిపోవడం జరిగింది.జిల్లా కేంద్రంలో 19 సం. రాల యువకుడు ఆత్మ హత్య చేసుకోవడం, కన్నేపల్లి మం డలంలో మద్యం మత్తులో భార్యను కృరంగా నరికి చంపిన ఘటనలు చూస్తుంటే జిల్లాలో ఎలాంటి ప్రమా దకర పరిస్థితులు ఉన్నదో అర్ధం అవుతున్నది.గతంలో నేన్నెల మండలంలో మద్యానికి బానిసైన తల్లి దండ్రులను త్రాగడం మనుకోవలని చెప్పినందుకు 21 సం. రాల కొడుకుపై కక్ష్య పెంచుకున్న తల్లిదండ్రులే తమ కొడుకును చంపుకోడం జరిగింది. కాసిపెట మండలం సోమగుడెం గ్రామంలో ఇద్దరు యువకులు చనిపోవడం జరిగింది. మద్యం,గుడుంబా, గంజాయికి బానిసలైన కుటుంబాల్లో మరియు పట్టణాలు,గ్రామాల్లో నిత్యం గొడవలు,కొట్లాటలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా బలయ్యేది యువతే. కానీ ప్రభు త్వంలో, జిల్లా అధికార యంత్రాంగంలో మాత్రం చలనం రావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,జిల్లా అధికార యంత్రాంగమే జిల్లాలో మత్తు మహమ్మారిని పెంచి పోషి స్తున్నట్లుగా ఉన్నది.జిల్లాలో పట్టణాల నుంచి గ్రామ స్థాయి వరకు మధ్యం,గుడుంబా, గంజాయి విషం చిమ్ముతు అనేక మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటు, కుటుంబాలు రోడ్డుపాలవుతున్న వాటిని అరికట్టే నాథుడే లేకుండా పోయారు.జిల్లాలోని ఎమ్మెల్యేలు ప్రజలు ఎంత మత్తులో తుళ్లుతూ మునిగిపోతే అంత లాభమన్నట్లుగా చూ స్తున్నారు.ప్రభుత్వాలు,పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వీళ్ళందరి పుణ్య మంటు ప్రజలు బలైపోతున్నారు.

తమ కుటుంబాలను కాపాడుకోవడం కోసం జిల్లా ఉద్యమ బాట పట్టాలని ప్రజలకు సీపీఎం పిలుపునిస్తున్నది.

ఈ కార్యక్రమంలో సంకె రవి సీపీఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,గోమశా ప్రకాష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దూలం శ్రీనివాస్,దుంపల రంజిత్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు దూర్కె మోహన్ గార్లు పాల్గొన్నారు.

# 9న తలపెట్టిన సమ్మెకు కార్మికులు దూరంగా ఉండాలి

**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్**



మందమర్రి. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 5.

కొన్ని కార్మిక సంఘాలు జులై 9వ తేదీన తలపెట్టిన ఒక్కరోజు సమ్మెకు దూరంగా ఉండాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతి ఒక్క ఉద్యోగి విధులకు హాజరు కావాలని లక్ష్యసాధనలో సహకరించాలని అన్నారు.

కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జులై 9వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొనాలని. పిలుపునిచ్చాయి. కానీ గమ నించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా? ఆలోచించండి.!వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సం వత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నాము. ఈ జులై, ఆగష్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటునందిస్తుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక్కరోజు సమ్మె చేస్తే కంపెనీకి కలిగే ఉత్పత్తి నష్టం విలువ - సుమారు రూ.76 కోట్లు.కార్మికులు కోల్పోయే వేతనాలు - సుమారు రూ.13.07 కోట్లు.

ఒక్క రోజు ఉత్పత్తి నష్టం 1.92 లక్షల టన్నులు

గత ఆర్థిక సంవత్సరం 2024-23లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగినది. లాభాల బోనస్, పిఎల్అర్ బోనస్లు ఉద్యోగులకు చెల్లించడం జరుగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతున్నది.

ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు (జులై 1వ తేదీ) మనం 16.26 మిలియన్ టన్నుల బొగ్గు లక్ష్యానికి గాను 16,10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాం. మిగిలిన 1.64 లక్షల టన్నుల లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది.ఈ ఆర్థిక సంవత్సర(2025-26) ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులకు గాను జులై 1వ తేదీ వరకు 22.4% మాత్రమే ఉత్పత్తి సాధించాం.

కనుక జులై 9వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి, విధులు నిర్వహించాల్సిందిగా జనరల్ మేనేజర్ జి దేవేందర్ విజ్ఞప్తి చేశారు.

# బాలల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలి

**ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు బి.పద్మావతి**



వైయస్సార్ కడప జిల్లా బ్యూరో నేటి ప్రభాత సూర్య జూలై 5:

బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ హాల్లో ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యురాలు బి.పద్మావతి అధ్య క్షతన బాలల హక్కుల పరిరక్షణ, వారి కోసం ఉద్దేశించిన చట్టాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమీషన్ విధులను, ఆవశ్యకతను తెలిపారు. బాలల హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. హాస్టల్ వెల్ఫేర్ అధికా రులు పిల్లల పట్ల సున్నితత్వంతో మెలిగాలని సూచనలు చేశారు. ప్రధానంగా సంక్షేమ హాస్టల్ లలో మౌలిక వస తులు మెరుగుపర్చాలన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్ లలో కంప్లైంట్ బాక్స్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.అన్ని కమిటీలకు రిజిస్టర్స్ నిర్వహణ చేపట్టాలన్నారు. ప్రహరీ క్లబ్స్ (డ్రగ్ అబ్యూస్), ప్రొటెక్షన్, ఎడ్యుకేషన్, పేరెంట్స్, హెల్త్ కమిటీలు పాఠశాలలోనే కాకుండా వెల్ఫేర్ హాస్టల్ లలో కూడా ఏర్పాటు చేయాలన్నారు. కమిటీల ఏర్పాటు లో నిర్లక్ష్యం వహిస్తే కమిషన్ తరుపున చర్యలు తీసుకుంటామన్నారు. బాలల హక్కులు, చట్టాల అమలు తీరును పర్యవేక్షించేందుకు వీలుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలలో కమిషన్ లు పని చేస్తున్నాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో బాల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణ పూర్తి స్థాయిలో జరిగేలా పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచించారు. అందులోనూ ఏవైనా లోపాలు ఉంటే వాటిని సవరించుకుంటూ ముందుకు సాగాల న్నారు.సంరక్షణ కేంద్రాల్లో, సంక్షేమ హాస్టల్ లలో వున్న బాలలను సొంత బిడ్డల్లాగా వారి బాగోగులు చూడాల న్నారు. వారికి మంచి విద్య అందేలా చూడాలన్నారు. మన కర్తవ్యాన్ని సమర్ధవంతంగా నిర్వర్తించినప్పుడే భావి భారత పౌరులైన బాలల భవితవ్యానికి బంగారు బాటలు వేసిన ట్లవుతుందని అన్నారు.పిల్లలు తమకు ఎదురయ్యే ఇబ్బం దులు, బాధల గురించి ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉం టారని అందువల్లే రాజ్యాంగం ద్వారా బాలలకు ప్రత్యేకంగా హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. సమాజ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వాలు సైతం ఎప్పటికప్పుడు కొత్తగా బాలల కోసం చట్టాలను రూపొందిస్తూ అమలు చేస్తున్నా యని అన్నారు.పిల్లల సమస్యల కొరకు 1098 టోల్ ఫ్రీ నంబర్‌కి ఫోన్ చేసినట్లయితే వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్య్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి,బీసీ వెల్ఫేర్ డిడి అంజల, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ హిదియతుల్లా, ఉమెన్ పోలీస్ స్టేషన్ డిఎస్పి బాల స్వామి,జిల్లా బాలల సంరక్షణ అధికారి సుభాష్ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సహాయ సాంఘిక వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్

**మళ్లీ నేరాలలో పడితే కఠిన చర్యలు**



మందమర్రి, జూలై 5 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):

మందమర్రి సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు శనివారం సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తీవ్రంగా హెచ్చరిస్తూ "తక్షణమే నేర మార్గాన్ని విడిచి, సమాజంలో మంచి పౌరులుగా మారాలి. లేదంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు," అని అన్నారు.అదేవిధంగా, పూర్తి మార్పు కనబరిస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీషీటు తొలగించే అవకాశాన్ని పరిశీలిస్తామని ఆయన తెలిపారు. రౌడీషీటర్లు కొత్త జీవితం ప్రారంభించి సామాజిక మార్పుకు తోడ్పడాలని కోరారు.

# చెన్నూరు రూరల్ సీఐగా బన్సీలాల్ బాధ్యతలు స్వీకరణ



మంచిర్యాల జిల్లా, జూలై 5 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):

చెన్నూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బన్సీలాల్ శుక్రవారం నాడు కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ పదవిలో ఉన్న సీఐ సుధాకర్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో బన్సీలాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది నూతన సీఐకి హర్షాతిరేకంగా స్వాగతం పలికారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ, "ప్రజల సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యమవుతుంది. పోలీసు వ్యవస్థపై విశ్వాసాన్ని పెంచేందుకు మేమంతా కట్టుబడి పని చేస్తాం," అని తెలిపారు.

# దొంగతనానికి పాల్పడిన ఇద్దరు అరెస్ట్

మంచిర్యాల జిల్లా, జులై 5 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):

దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లిలో జరిగిన దొంగతనానికి సంబంధించి ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బత్తుల నరేష్‌కు చెందిన ట్రాక్టర్ కేజీ వీల్స్‌ను మాదాపూర్ గ్రామానికి చెందిన పిట్టల సాయిరాం, బాలసాని సత్తయ్యలు దొంగిలించినట్లు ఎస్సై తహిసుద్దిన్ వెల్లడించారు.వారిపై వచ్చిన సమాచారం ఆధారంగా శు క్రవారం సాయంత్రం పోలీసులు దర్యాప్తు చేపట్టి చాకచక్యంగా వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు దొంగతనాన్ని ఒప్పుకు న్నారని పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.80,వేలు విలువగల కేజీ వీల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మందమర్రి. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి. జులై 5.

కార్మిక శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి. ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందించిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు.మందమర్రి పట్టణంలోని 8వ వార్డుకి చెందిన ముడారపు తిరుపతి ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు వారికి మంజూరైన 60,000/రూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందచేసిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ ఎర్ర రాజు సోతుకు ఉదయ్ మాయ తిరుపతి రాచర్ల గణేష్ కొత్తపల్లి రాయమల్లు ముడారపు శేఖర్. కాంగ్రెస్ పార్టీ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన మొహరం పండుగ

వీరబల్లి నేటి ప్రభాత సూర్య జూలై 5:

వీరబల్లి టౌన్ గడికోట వంగిమళ్ళ పెద్దూరు పొలిమేరపల్లి తురకపల్లి మట్టి పెద్దూరు తదితర ప్రాంతాలలో నేటితో మొహరం పండగ ముగియనున్నది శుక్రవారం రాత్రి ఈడిగపల్లిలో మొహరం పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు శనివారం వీరబల్లిలో మొహరం పండుగ ఘనంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు చెక్కభజన మరియు డాన్స్ ప్రోగ్రాం వంటి కార్యక్రమాలు నిర్వహించారు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం పూ త్తా వాళ్ళ పల్లెకు చెందిన కొళాయి రెడ్డి సొంత నిధులతో ఈడి గా పల్లె మరియు వీరబల్లి లో అన్నదానం నిర్వహించారు ఆదివారం ఉదయం పీర్లు ఊ రంతా తిరిగి భక్తా దులు పేర్లకు చదివింపులు చదివించారు ఆదివారం రాత్రి ఈడి గా పల్లి వీరబల్లి కు సంబంధించిన పెద్ద పేర్లు ఒకటిగా చేరి ఊరు అంతా తిరుగుతాయి రాత్రి ఏటికీ తీసుకువెళ్తారు అదేవిధంగా పండుగ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ వరప్రసాద్ ఎస్ఐ నరసింహారెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.



TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక



# రేపు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### విహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 05):** రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం లో గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య పిలుపు ఇచ్చారు. శనివారం యాచారం మండల కేంద్రంలో డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జులై 7న 1994 సంవత్సరంలో 10 మందితో ఇదుముడి అనే గ్రామములో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. 30 ఏళ్ల నుండి అనేక ఆటుపోటులు ఎదుర్కొని, ఉద్యమాన్ని బలోపేతం చేసి, 30 ఏళ్ల కల 2020 సంవత్సరంలో నెరవేరిందని తెలిపారు. కాబట్టి ప్రతి గ్రామములో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంబరాలు జరపాలని కోరారు. ప్రతి గ్రామములో జండా, ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, బోడ అబ్బయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బోడ ముత్యాలు, కంబాలపల్లి సాయిలు, జోగు అంజయ్య, యంజాల యాదయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగర్జున, శ్రీనివాస్ చారి, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, కొమ్ము రాములు, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల దవఖానకు ఫ్రిడ్జ్ బహూకరించిన యువ నాయకుడు

### కొండారెడ్డిపల్లి గ్రామ పశువైద్యశాలకు ఫ్రీడ్జ్ అందజేసిన యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 5):** పశువులకు అవసరమయ్యే మందులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ ఎంతో అవసరమని ప్రేమ్ కుమార్ అన్నారు. కేశంపేట్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు అందులో భాగంగా పశు వైద్య అధికారి డాక్టర్ రాజు దవాఖానలో మందులు ఇంజక్షన్లు కోసం ఫ్రిడ్జ్ అవసరం ఉందని ప్రేమ్ కుమార్ గౌడ్ ను అడుగగా సేవా కార్యక్రమంలో మూగజీవాల కోసం ఎంతో అవసరమైన వస్తువు ఫ్రిడ్జ్ అని గ్రహించి తక్షణమే తెప్పించి బహుకరించారు. గ్రామస్తులు యువకులు గౌడ్ ను అభినందిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు మల్లయ్య , దశరథ్ , మహ్మద్ , కర్నేకోట నరేష్ , ఖాజ పాషా , ఊరడి శ్రీనివాస్ ,మంద కుమార్ ,చాకలి సత్యం ,సాబేర్ ,అరవింద్ , మాధవులు , శ్రీశైలం , అసిఫ్ ఉన్నారు.

# బేకరీలు, హెూటల్స్ పై మున్సిపల్ అధికారుల కొరడా

### నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు జరిమానా..





**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ పురపాలక సంఘం లో ని పలు హెూటల్స్ , బేకరీలు, కిరాణా షాపులపై మున్సిపల్ అధికారులు శనివారం కొరడా ఝులిపించారు. మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు అపరిశుభ్రతమైన వాతావరణంలో తినుబండారాలు విక్రయిస్తున్న షాపు యజమానులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడినచో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, సిబ్బంది ఉన్నారు.



తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన రామచందర్ రావు ను శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అ పార్టీ ఎస్సిమోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం, ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**నేటి ప్రభాత సూర్య - తుర్కయంజాల్.**

# నందిగామ కేంద్రంగా నిషేధిత మత్తు పదార్థాల దందా..!

### గంజాయి స్వాధీనం.. ఒకరి రిమాండ్
### గంజాయి, చాక్లెట్లు, పట్టివేత
### ప్రెస్ మీట్ లోవివరాలు వెల్లడించిన (డీపీఈఓ) జిల్లా ప్రొబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఉజ్వల రెడ్డి





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై5):** నియోజకవర్గంలోని నందిగామ మండలం పరిసర ప్రాంతాలను కేంద్రంగా చేసుకొని మత్తు పదార్థాలను జోరుగా రవాణా చేసుకుంటున్నారు. బీహార్ రాష్ట్రం నుండి జీవనోపాధి కోసం కొంతమంది ఇక్కడకు వచ్చి వ్యాపారం చేసుకుంటూ మత్తు పదార్థాల క్రయవిక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండల కేంద్రం సమీపంలో పాత జాతీయ రహదారి కి ఆనుకొని ఉన్న ఓ కిరాణా షాపులో మూడు లక్షల 50వేల విలువ చేసే 11 కిలోల 130 గ్రాముల గంజాయి, మరియు గంజాయి చాక్లెట్లు, షాద్ నగర్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం షాద్ నగర్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా (డిపిఈఓ) జిల్లా ప్రొబిషనల్ ఎక్సైజ్ ఆఫీసర్ ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని నందిగామ మండల కేంద్రం సమీపంలో పాత జాతీయ రహదారి పక్కన ఓ కిరాణా షాపులో బీహార్ రాష్ట్రానికి చెందిన పింటూ సింగ్ అనే యువకుడు గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం వచ్చిందని తెలిపారు. దాంతో షాద్ నగర్ ఎక్సైజ్ శాఖ సిఐ టి. శేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో తనిఖీ చేయగా 2 కిలోల గంజాయి ముడి పదార్థం, 9 కిలోల 150 గ్రాముల 40 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు. మొత్తం 11 కిలోల 130 గ్రాముల గంజాయి లభించిందని, వీటి విలువ 3.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుడు నుండి గంజా యిని, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వివరించారు. గంజాయిని నియంత్రించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎస్సై లు సునీత, శ్రీను నాయక్, సిబ్బంది రాజయ్య, వినోద్, రవికుమార్, రక్షిత లు పాల్గొన్నారు.

# ఆ ఒక్కటి లేక అతివలకు ఎన్నో ఇబ్బందులు..

### అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆలోచించండి ..?
### భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..
### ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మహిళలకు "టాయిలెట్స్" కట్టించాలని డిమాండ్ చేస్తున్నారు.
### లేనియెడల అధికారులను ప్రజాప్రతినిధులను నిలదీస్తానని హెచ్చరిస్తున్నారు..
### రాజకీయం చేస్తాలేను మహిళలకు ఇబ్బందులు కలుగుచున్నవి తెలియజేస్తున్నాను.

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 5):** అటు ఉద్యోగాల్లో.. ఇటు వ్యాపారాల్లో మగవారితో సమానంగా అన్ని రంగాల్లో అడుగులు వేస్తున్న మహిళలు పలు సందర్భాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలకు పలు అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ఆడపడుచులకు ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవ దం ఇబ్బందులకు గుర వుతున్న విషయాన్ని గ్రహించాలని...? అన్ని రకాలుగా అభివృద్ధి చెం దుతున్న మండల కేంద్రంలో అవసరానికి ఆ ఒక్కటి కనిపించక పోవ దంతో ఎటూ పోలేక శాపనార్థాలు పెట్టుకుం టూ..



తిట్టుకుంటూ గ్రామాలకు తిరుగు ప్రయాణం కొనసాగిస్తున్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్న మాటలు, చేతలకు ఎలాంటి పొంతన లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. ఆ ఒక్కటి లేక అతివలకు ఎన్నో ఇబ్బందులు.. కేశంపేట మండల కేంద్రానికి ప్రతినిత్యం అనేక పనుల నిమిత్తం ఎంతో మంది వస్తుంటారు. గ్రామాల్లో పనిచేసే ఉద్యో గులు, మహిళా సంఘాల సభ్యులు, వ్యాపారులు, అవ సరాల నిమిత్తం అడపాదడపా మండల కేంద్రంలో ఉన్న బ్యాంకులకు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు రాకపో కలు కొనసాగిస్తుంటారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయా.. లుగా మార్చి రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తోంది. మరో పక్క మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంతలకు గ్రామాల నుంచి ప్రజలు వచ్చి క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. పోలీస్ స్టేషన్కు వస్తుంటారు.దీంతో గంటల తరబడి అక్కడే ఉండాల్సి ఉంటుంది. మండలకేంద్రంలో ఎక్కడా ప్రజా మరుగు దొడ్లను అధికారులు ఏర్పాటు చేయలేదు. రిజిస్ట్రేషన్ల కోసం ఎంతో మంది ప్రతినిత్యం వస్తున్న మరుగుదొడ్లు మాత్రం లేవు.దీంతో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, మరుగుదొడ్లు లేకపోవడం బాధాకరమని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని మండలకేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల అధికా రులను ప్రజాప్రతినిధులను నిలదీస్తానని హెచ్చరించారు..

# సాయిబాబా కాలనీలో సీసీ రోడ్లకు భూమిపూజ

### 6,వ' వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్, (జూలై 5):** మున్సిపాలిటీ పరిధిలోని 6'వ, వార్డులో గల సాయిబాబా కాలనీలో శనివారం చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ భూమిపూజ నిర్వహించి, అనంతరం కాలనీవాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల అవసరాలు గుర్తించి, వార్డుల అభివృద్ధి పనులు కొనసాగిస్తాం. ఎక్కడ అవసరం ఉంటే అక్కడ అభివృద్ధి పనులు చేపడతాం, ఎలాంటి అపోహలకు తావు లేకుండా, వాస్తవ ప్రాతిపాదికన అభివృద్దే మా ధ్యేయం. రాజకీయాలకోసం కాదు, ప్రజల శ్రేయస్సుకోసం అభివృద్ధిని కొనసాగిస్తాం, అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని 6వ వార్డు ఇంచార్జ్ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్, అగ్గనూరు విశ్వం, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చందు తిరుపతిరెడ్డి, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ సరితా యాదగిరి యాదవ్, డైరెక్టర్ కరుణాకర్, అంచ రాములు, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్ (ఎస్ ఎస్ జి) జనరల్ సెక్రటరీ బి. శ్రీనివాసులు, ట్రెజరర్ కే. శ్రీశైలం, మాజీ గౌరవాధ్యక్షులు ఆంజనేయులు, డా. కొమ్ము వెంకన్న బాబు, బ్యాంకు వెంకటయ్య, అడ్వకేట్ చంద్రయ్య, అమర్నాథ్ రెడ్డి, భాను శర్మ, గుంటి రమేష్, రాజేష్, రాజు, విశ్రాంత ఉపా ధ్యాయులు మందారం నరసింహులు, టీచర్లు క్రాంతి కుమార్, నర్సింలు, యూత్ కాంగ్రెస్ నాయకుడు కిరణ్ నాయక్, ర్యకల అజయ్, విష్ణు,మంగ అంజి, మంగ బిమయ్యా, గూడూరు యాదయ్య, కొన ఇంటి కుమార్, చిప్ప ప్రవీణ్, మహమ్మద్ రహూఫ్ బాయ్, సాధాని పాష, పవన్, శివ , రాజేష్, శ్రీరాములు, రామకృష్ణ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్ను విజయవంతం చేయాలి

### పెరుమండ్ల అంజయ్య పిలుపు



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 05):** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 9న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పేరుమండ్ల అంజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ పుష్ప పిలుపునిచ్చారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలో మొగుళ్ళ వంపు ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎర్రజెండా పోరా టాల ఫలితంగా గ్రామాలలో పేదల కోసం, ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చారు. పేదల కడుపు కొట్టాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని చెప్పారు. ఈ చట్టంలో అనేకమార్పులు తీసుకొచ్చిందని బిజెపి ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. 2.50( లక్షల)వేల కోట్ల బడ్జెట్ ను కేవలం 86 వేల కోట్లకు తగ్గించిందన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని ప్రజలందరు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కూలీలందరూ చైతన్యమై ఈ పిలుపులో భాగంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# నర్సరీలు, ఇందిరమ్మ ఇండ్లు పనితీరు పరిశీలించిన ప్రత్యేక అధికారి వెంకట్ నారాయణ



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ (ఇంచార్జ్ 5) :** పేదరిక నిర్మూలన కోసం పనిచేసే ఒక ప్రభుత్వ సంస్థ.(పి డి మెప్మా) కేశంపేట మండలం ప్రత్యేక అధికారిగా వెంకట్ నారాయణ నియమించిన సందర్భంగా వారు కేశంపేట మండలం సందర్శించి నూతన మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందిని పిలిపించి వారివారి శాఖల గురించి తెలుసుకోవడంజరిగింది. అనంతరం మండలంలోని చౌల్ల పల్లి గ్రామపంచాయతీ సందర్శించి నర్సరీలను పరిశీలిం చడంజరిగినదిఅదేవిధంగా గ్రా మంలోని ఇందిరమ్మ ఇండ్లు బేస్మెంట్ పనులు పరిశీలించి వారికి ఇం దిరమ్మ ఇండ్ల డబ్బులు చెల్లించబడినవా లేదా అని తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిష్టయ్య మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజీజ్ ఏపీవో, వెంకటేష్ కార్యదర్శి , మాజీ సర్పంచ్ గూడ వీరేశం, నాయకులు నరసింహులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాచమల్లు వాస్తవాలను పక్కదోవ పట్టిస్తున్నారు




**ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జూలై 5** మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం పై చేస్తున్న అభివృద్ధి గురించి తెలుసుకొని మాట్లాడాలి అని జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళి పేర్కొన్నారు. శనివారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మాదాస మురళి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి తన ఉనికిని కాపాడుకునేందుకే పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారే తప్ప అందులో ఏ నిజాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ లకు కేటాయించిన నిధులను నిర్వీర్యం చేసి పంచాయతీ పరిధిలోని పల్లెలను అభివృద్ధి కాకుండా అనగదొక్కితే పవన్ కళ్యాణ్ ఆ శాఖ మంత్రి ఆయన వెంటనే పల్లె పండుగ అనే పేరుతో 13300 పైగా పంచాయతీలకు 4500 కోట్లు విడుదల చేసినా ఘనత కూటమి ప్రభుత్వం కి చెందుతుందన్నారు. అమ్మ ఒడి పేరుతో కుటుంబంలో ఒకరికి ఇస్తే తల్లికి వందనం అంటూ కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి అమౌంట్ కేటాయించిన ఘనత కూటమి దే అన్నారు. ఇప్పటికైనా రాచమల్లు సంజీవం గురించి తెలుసుకొని మాట్లాడాలని హితావు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ సంధ్య, నాయకులు సంజీవ్, హరీష్, బాల పెద్దన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే కార్యకర్తకు బీజేపీలోనే గుర్తింపు

### అందుకు నిదర్శనం రామ చందర్ రావు.
### బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మర్పల్లి విష్ణు.

**షాబాద్- నేటి ప్రభాత సూర్య** బీజేపీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది ఎన్ రామచందర్ రావుకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మర్పల్లి విష్ణు హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మర్పల్లి విష్ణు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎదిగిన ఎన్ రామచందర్ రావు ఎదిగారని, బాల్యం నుంచే అణువణువున దేశభక్తి కలిగి, నమ్మిన సిద్ధాంతం కోసం నక్సలైట్ల కు ఎదురొడ్డి నిలబడి, ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యార్థి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన పోరాట యోధుడు రామ చందర్ రావు అని కొనియాడారు. విద్యార్థి నాయకుడిగా, కార్పొరేటర్గా, రంగారెడ్డి హైదరాబాద్ మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా, బీజేపీ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ నేతగా ఎంతో మంది బీజేపీ కార్యకర్తలను అధికార పార్టీ లు అరెస్ట్ చేసినప్పుడు తానే ముందుండి, ప్రతి కార్యకర్తకు అండగా నిలబడ్డారని రామచందర్ రావు సేవలను ఆయన కొనియాడారు. జీవితంలో గెలుపోటములు సమానంగా చూసే అనుభవశాలి ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలపై రాజకీయంగా మరియు న్యాయపరంగా వారికి అండగా నిలబడ్డ నాయకుడు రామ చందర్ రావు ప్రశంసించారు. బీజేపీ అధిష్ఠానం జాతీయ పార్టీ పెద్దలు, ఆయన సేవలు గుర్తించి ఈ బాధ్యత కట్టబెట్టడం సామాన్య కార్యకర్త సైతం గర్వించదగ్గ విషయమన్నారు. సామాన్య కార్యకర్త ను కూడా గుర్తించి వారినీ అందలం ఎక్కించే ఏకైక పార్టీ బీజేపీ పార్టీనే అని ఆయన పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్త లకు తమదైన శైలిలో గుర్తింపు ఇస్తూ వారిని తగిన బాధ్యతలు ఇస్తూ ఎంతో మంది సామాన్య కార్యకర్త ను జాతీయ నాయకులుగా గుర్తింపు ఇచ్చిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ బీజేపీ పార్టీనే అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోయే ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని పార్టీ పెద్దలు అన్ని ఆలోచించే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అది మన పార్టీ ఎదుగుదలకే అనే విషయాన్ని మరవద్దని కార్యకర్తలకు సూచిస్తున్నట్లు మర్పల్లి విష్ణు తెలిపారు.



## బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ



ప్రొద్దుటూరు నేటి ప్రభాత సూర్య జూలై 5 :

తెలుగు దేశం పార్టీ నాయకులు బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ అని మోసపూరితమైన ప్రచారం చేశారని అది బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ అని ఇప్పుడు ప్రజలు తెలుసుకున్నారని వైసిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. వైయస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన కడప జిల్లా అధ్యక్షులు పి .రవీంద్రనాథ్ రెడ్డి మరియు కడప పార్లమెంట్ పరిశీలకులు అజయ్ రెడ్డి ఆధ్వర్యంలో "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" ప్రొద్దుటూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ నలుమూలల నుండి నాయకులు మరియు కార్యకర్తలు తరలి వచ్చారు. చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అన్నది ప్రజల్లోకి వెళ్ళాలని, టీడీపీ నాయకులు ప్రజల వద్దకు వచ్చినప్పుడు వారిని నిలదీయాలని, జగన్ ప్రభుత్వంలో లబ్ధిపొందిన 1.60 కోట్ల కుటుంబాలు కూటమి నేతలను నిలదీసేలా మనం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సభనుద్దేశించి నాయకులు ప్రసంగం లో పేర్కొన్నారు.

తెలంగాణ అసెంబ్లీ మీడియా సలహా మండలి సభ్యుడిగా నియమితులైన నవ తెలంగాణ స్పెషల్ కరెస్పాండెంట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్యను నేటి ప్రభాత సూర్య యండి పోలగోని రాజేష్ గౌడ్, ప్రభాత సూర్యుడు దినపత్రిక ఎడిటర్ చెరుకు ఉపేందర్ గౌడ్, లు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్ బి నగర్– నేటి ప్రభాత సూర్య:



తెలంగాణ అసెంబ్లీ మీడియా సలహా మండలి సభ్యుడిగా నియమితులైన నవ తెలంగాణ స్పెషల్ కరెస్పాండెంట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్యను నేటి ప్రభాత సూర్య యండి పోలగోని రాజేష్ గౌడ్, ప్రభాత సూర్యుడు దినపత్రిక ఎడిటర్ చెరుకు ఉపేందర్ గౌడ్, లు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం: చెన్నూరు కాంగ్రెస్

చెన్నూరునియోజకవర్గం నేటి ప్రభాత సూర్య ప్రతినిధి. జులై 5.



ఎమ్మెల్యే మరియు రాష్ట్ర గనుల కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సహించబోదని చెన్నూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామచందర్ హెచ్చరించారు. చెన్నూరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు అనవసరంగా అవాకులు చవాకులు పేలుతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి గడ్డం వివేక్ స్వచ్ఛమైన పరిపాలనకు సంకేతంగా నిలుస్తూ, తన హయాంలో అవినీతికి ఆస్కారం లేకుండా చూసేవారని రామచందర్ తెలిపారు. ప్రజలకు బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాల పట్ల అవగాహన కల్పిస్తూ, కాంగ్రెస్ పార్టీ నిజాలను సమర్థంగా వివరించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

## భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ



మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాత సూర్య. ప్రతినిధి జులై 5.

లక్షెటిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో మొహరం పండుగను పురస్కరించుకుని శనివారం భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పీర్ల గుండాలను సందర్శించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి సంవత్సరం గ్రామంలో ప్రత్యేకంగా పీర్ల గుండాలను ఏర్పాటు చేసి, తొమ్మిది రోజుల పాటు ఈ పండుగను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా సమస్త గ్రామస్తులూ ఈ కార్యక్రమంలో భాగస్వాములుకావడంవిశేషమనివారు చెప్పారు.



బ్రహ్మంగారిమఠం నేటి ప్రభాత సూర్య జూలై 5 :

భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞాని అయినటువంటి శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని, అలాగే శ్రీశ్రీ ఈశ్వరీ మహాదేవిని శనివారం సినీనటి ఆమని ఇరు మఠాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.వీరికి పూర్వపు పీఠాధిపతి కుమారుడు దత్తాత్రేయస్వామి,ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం శ్రీ ఈశ్వరీ దేవి మఠంలో మఠాధిపతి శ్రీ శివకుమార్ స్వామితో ఆమె భేటీ అయ్యి కాసేపు అమ్మవారి గురించి చర్చించుకోవడం జరిగింది.అక్కడ కూడా ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు ప్రశంసలు

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా హర్షం

మదనపల్లి నేటి ప్రభాత సూర్య జూలై 5 :



కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమ%శ% పేరుతో చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ రాబోవు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపే దిశగా ప్రజాప్రతినిధులు ప్రజల్లోనే ఉండాలంటూ జాతీయ అధ్యక్షుడు ఆదేశాలతో మదనపల్లి నియోజకవర్గంలో చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు నాలుగో రోజు సిటిఎం పంచాయతీ పరిధిలో ప్రజా ప్రభంజనం మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరు కాగా ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పరిశీలకులు గురుమూర్తి గౌడ్,సురేష్ రాజు విచ్చేసారు.సిటిఎం పంచాయతీ నాయకులతో కలసి ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజలకు చేకూరిన సంక్షేమ పథకాలను వివరిస్తూ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగరు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా పెద్దలు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి పెద్దసంఖ్యలో తెలుగు తమ్ముళ్లు ప్రజలు తరలిరావడం చాలా ఆనందంగా ఉందని,చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తూ ఇచ్చిన మాట నిలుపుకున్న ముఖ్యమంత్రిగా ప్రజల మన్నలు పొందుతున్నారన్నారు.సంక్షేమ పథకాలతో పాటు పోలవరం,అమరావతి నిర్మాణాలు వేగవంతంగా నిర్వహిస్తూ భావి తరాలకు ఆదర్శనీయమైన రాజధాని అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిటిఎం పంచాయతీ నాయకులు రామ్మూర్తి,జిలానీ ఖాన్,చలపతి, చల్లా నరసింహులు,రెడ్డి రామ్మూర్తి (స్వామి),సిమెంట్ నారాయణ, ముగాడి రామ్మూర్తి,వెంకటరమణారెడ్డి,నాదెండ్ల శివప్రసాద్,నవీన్ చౌదరి,బెల్లె రెడ్డి ప్రసాద్,పోతబోలు సుధాకర్,కప్పల శ్రీరాములు,టైగర్ సురేందర్ రెడ్డి,కొత్తవారిపల్లి నాయకులు ఓ శ్రీనివాసులు,ప్రసాద్ నాయుడు,ఆశిక్,రఘుపతి నాయుడు,సహదేవ యాదవ్, ఎంపీడీవో తాజ్ మస్రూర్ ,ఆర్.ఐ.బాలసుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్లకు డ్రైవింగ్ పై అవగాహన

చింతపల్లి–నేటి ప్రభాత సూర్య (జూన్ 5)



శనివారం వాహన తనిఖీల్లో భాగంగా మైనర్లు నడుపుతున్న పది వాహనాలను చింతపల్లి పోలీసులు సీజ్ చేసి స్టేషన్ కు తరలించి మైనర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ముత్యాల రామ్మూర్తి మాట్లాడుతూ మైనర్ల డ్రైవింగ్ ను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టామన్నారు. మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 199ఏ ప్రకారం మైనర్ల తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు గరిష్టంగా 3 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు తమ మైనారిటీ పిల్లలకు వాహనాలను అప్పగించి చిక్కులు కొని తెచ్చుకోవద్దని ఎస్ఐ సూచించారు. స్కూల్ పిల్లలు, మైనారిటీ తీరనివారు ఇంటర్మీడియట్ స్థాయి పిల్లలు సైతం అత్యంత వేగవంతమైన బైక్లు, కార్లు నడుపుతున్నారు. పిల్లలకు వాహనాలను ఇవ్వకుండా అడ్డుకోవాల్సిన తల్లిదండ్రులే వారి డ్రైవింగ్ చూసి గర్వంగా భావిస్తున్నారు. కానీ.. ముంచుకొచ్చే ప్రమాదాన్ని గుర్తించడం లేదన్నారు.పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ డ్రంక్ అండ్ డ్రైవ్, డాక్యుమెంట్ల తనిఖీ



మందమర్రి. నేటి ప్రభాత సూర్య ప్రతినిధి, జూలై 5:

మందమర్రి మండలంలోని సిఆర్ క్లబ్ ప్రాంతం సమీపంలో ఈరోజు ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) నిర్వహించారు. ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు జరిగాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్నవారిపై జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, "వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపకూడదు. వాహన పత్రాలను జిరాక్స్ తీసుకుని బండ్లలో ఉంచుకోవాలి. డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తగా ఉండి గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలి," అని సూచించారు.ఈ తనిఖీల్లో బ్లూ కోర్ట్‌కు చెందిన విశ్వనాథ్, రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ మోయిన్, హోంగార్డు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలి

ఎమ్మిగనూరు నేటి ప్రభాత సూర్య జూలై 5 :



భవన నిర్మాణ కార్మికులు పెద్ద పార్కులో సమావేశమై తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు పి. గోవిందు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాజా పాషా, జిల్లా నాయకులు మహమ్మద్ మూస మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గతంలో వెల్ఫేర్ బోర్డు 1500 కోట్లతో ఏర్పాటు చేశారని తెలియజేశారు. గత వైయస్సార్ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను 600 కోట్లు తమ నవరత్న పథకాలకు ఉపయోగించడం వల్ల భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రధానంగా విద్యామంత్రి లోకేష్ యువ గలం పాదయాత్ర సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను రెట్టింపు నిధులతో అమలు చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా తెలియజేశారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ లేబర్ కార్డులను, కేంద్ర ప్రభుత్వ ఈశ్రం కార్డులను మంజూరు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు వారి కుటుంబంలో భార్య కాన్పుకు ఇచ్చే 20 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలకు పెంచాలని, పెళ్లి కానుకగా ఇచ్చే 50 వేల రూపాయలను లక్ష రూపాయలకు పెంచాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు, సహజ మరణానికి 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జూలై 12వ తేదీన జరుగు సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ రెహ్మాన్, విజయ భాస్కర్, బందే నవాజ్, ఖాజా హుస్సేన్, ఇస్మాయిల్, నాగరాజు, మౌలాలి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

## నేడు చింతపల్లి మండల కేంద్రంలో మహాత్మగాంధీ విగ్రహావిష్కరణ

చింతపల్లి -నేటి ప్రభాత సూర్య (జూన్ 5)



చింతపల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహ విగ్రహా విష్కరణ నేడు అంగరంగ వైభవంగా జరగనున్నదని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరవుతారని, అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం సోదరులు అన్ని వర్గాలకు చెందిన బంధువులు విగ్రహావిష్కరణ మహోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

**చింతకుంట్ల రాకేష్.**

చింతపల్లి– నేటి ప్రభాత సూర్య( జూన్ 5)



దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయి. గ్రామీణ అభివృద్ధికి మన ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమైనవని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, ఆరోగ్య శ్రీ, ఉచిత బస్సు, సన్న బియ్యం, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం వంటి అనేక పథకాలు మరియు అభివృద్ధి పనుల వివరాలను గ్రామాలలోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడంలో యువజన కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రజల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వ భవితవ్య దృక్పథాన్ని బలంగా నిలిపే ప్రయత్నం చేయాలని నియోజకవర్గం యువతకు చింతకుంట్ల రాకేష్ పిలుపునిచ్చారు.

## 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

మందమర్రి నేటి ప్రభాత సూర్య ప్రతినిధి. జులై 5.

కార్మిక సంఘాల జేఏసీ మందమర్రి ఏరియా కెకె5 గనిపై ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ అధ్యక్షతన ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9 వా తేదీ నాడు జేఏసీ ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని అన్నారు పాల్గొన్న జేఏసీ సంఘం నాయకులు సిఐటియు. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య . చీఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ.రామ్ శెట్టి నరేందర్ సిఐటియు. జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్ టీబీజీకేఎస్. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికెల సంపత్ కుమార్ ఏఐటీయూసీ.మందమరి బ్రాంచ్ సెక్రటరీ సలింద్ర సత్యనారాయణ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం పిట్ సెక్రటరీ గాండ్ల సంపత్ ఐ ఎన్ టి యు సి. ఏరియా నాయకులు మిట్ట సూర్యనారాయణ పిట్ సెక్రటరీ భీమా రపు సదయ్య సిఐటియు. ఏరియా నాయకులు.సాంబార్ వెంకట స్వామి.ఆలి.రాజేందర్.ఆదర్శ.టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ ఏ. వీరారెడ్డి పోల్ సంపత్ మధుసూదన్ రెడ్డి. పాల్గొన్నారు.



## వేంపల్లి రోడ్లు అధ్వాన్నం

**జగన్ పట్టించుకోడు ప్రభుత్వమూ పట్టించుకోదు.**

**పులివెందుల నియోజక వర్గ ప్రజల దురదృష్టం.**

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,రాజ్య సభ మాజీ సభ్యులు,**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి**

వేంపల్లి నేటి ప్రభాత సూర్య జూలై 5 :

పేరు గొప్ప – ఊరు దిబ్బ ,ఇంటిపేరు కస్తూరివారు – ఇంట్లో గబ్బిలాల మోత అన్నట్లుంది వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిస్థితి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి వాపోయారు. శనివారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లిలో అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్ల విస్తరణ,భూగర్భ డ్రైనేజ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గం నుండి మాజీ ముఖ్య మంత్రి జగన్ శాసన సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తూ ఉన్నప్పటికీ నియోజక వర్గం సమస్యల సుడిగుండం లో కొట్టుమిట్టాడుతోందన్నారు.

జగన్ పట్టించుకోడు.ప్రభుత్వమూ పట్టించుకోదు.ఇది నియోజక వర్గ ప్రజల పాలిట శాపమైంది.

అడకత్తెరలో పోక చెక్కలా ప్రజల పరిస్థితి తయారయింది.

వేంపల్లి మండల కేంద్రం. 50 వేల జనాభా ఉంటుంది. వేంపల్లి, వేముల, చక్రాయపేట, వీరపునాయుని పల్లె, పెండ్లిమర్రి 5 మండలాల కూడలి. నిత్యం రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం 3 పనులు మంజూరు చేసిందని తెలిపారు.

కడప రోడ్డులో హనుమాన్ జంక్షన్ నుండి 4 రోడ్ల కూడలి మీదుగా పులివెందుల రోడ్డులో యన్టీఆర్ విగ్రహం వరకు 3.8 కిలోమీటర్ల 4 వరుసల సిమెంట్ రోడ్డు రూ 47 కోట్ల 8 లక్షలతో 2023 జూన్ లో మంజూరైందన్నార. ఒప్పందం ప్రకారం 2025 మార్చి కల్లా పూర్తి కావాలి. కానీ ఇప్పటివరకూ కేవలం 27 శాతం పనులు మాత్రమే జరిగాయని చెప్పారు. వేంపల్లి 4 రోడ్ల కూడలి నుంచి గండి రోడ్డులో పెట్రోల్ బంకు వరకు 1 కిలోమీటర్ మేర 4 వరుసల సిమెంట్ రోడ్డు రూ 13.50 కోట్లతో 2023 జూన్ లో మంజూరైంది.2025 మార్చి కల్లా పూర్తి కావాలి.కానీ ఇప్పటివరకూ 4 శాతం పనులు మాత్రమే జరిగాయని తెలిపారు. వేంపల్లి గ్రామ మంతటా రూ 92 కోట్లతో2021 ఆగస్టు లో భూగర్భ డ్రైనేజ్ మంజూరైందని 2025 జనవరి కల్లా పూర్తి కావాలి.కానీ ఇప్పటివరకూ17 శాతం పనులు మాత్రమే జరిగాయని తులసి రెడ్డి వివరించారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయింది అన్నట్లు పరిస్థితి తయారయిందన్నారు. ఉన్న రోడ్లు , మురుగు నీటి కాలువలు త్రవ్వినారని కొత్తగా రోడ్లు, మురుగు కాలువలు నిర్మించలేదన్నారు. పర్యవసానంగా వాహన చోదకులు, పాదచారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఎక్కడ చూచినా దుమ్ము, ధూళి, ఆహార పదార్థాలు, పళ్ళు, కూరగాయలు కలుషితమవుతున్నాయని, శ్వాసకోశ వ్యాధులు ఎక్కువయ్యాయని, ప్రమాదాలు ఎక్కువయ్యాయని, శాసన సభ్యుడు జగన్ తన నియోజకవర్గ సమస్యల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. బెంగళూరు – తాడేపల్లి షటిల్ సర్వీస్ తోనే సరిపోయిందన్నారు.

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు కూటమి ప్రభుత్వం జగన్ మీద కోపం నియోజక వర్గం ప్రజల మీద చూపడం భావ్యమ్ కాదని తులసి రెడ్డి అన్నారు. ఆగిపోయిన పనులు పునః ప్రారంభించాలని,త్వరగా పూర్తి చేయాలని తులసి రెడ్డి స్థానిక కూటమి నేతలకు, అధికారులకు, కలెక్టరుకు , ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్,నాగరాజు, వేమారాజా, బద్రి, రాఘవయ్య, రమణ, వేమయ్య, సాయి,వేముల మాబూ,ద్వారక,ఆంజనేయులు నాయక్,నరేంద్ర,గంగాధర్ రెడ్డి,ఖాదర్, రమేశ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# భారీ ఆధిక్యంలో భారత్



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తొలిటెస్టులో భారత్ భారీ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. శుక్రవారం మూడోరోజు ఓవర్ నైట్ స్కోరు 77/3 తో ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 89.3 ఓవర్లలో 407 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్‌కు 180 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ (207 బంతుల్లో 184 నాటౌట్, 21 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (6/70) ప్రధాన పేసర్ గా ముందుండి జట్టును నడిపించి, హైయ్యెస్ట్ వికెట్లు తీశాడు. ఇప్పటికే వికెట్ క్షీణిస్తుండటంతో నాలుగో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడం కష్టంగా మారనుంది. దీంతో వీలైనంత త్వరగా పరుగులు సాధించి, ఇంగ్లాండ్ కాస్త భారీ టార్గెట్‌ను నిర్దేశించ గలిగితే, ఇండియాకు విజయం దక్కవచ్చని తెలుస్తోంది. ఓవర్ నైట్ స్కోరు తో శుక్రవారం బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ కు సిరాజ్ డబుల్ షాకిచ్చాడు. ఆట ఆరంభంలోనే జో రూట్ (22), కెప్టెన్ బెన్ స్టోక్స్ ను డకౌట్ చేశాడు. దీంతో 84 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్‌కి వచ్చిన స్మిత్.. హేరీ బ్రూక్ (234 బంతుల్లో 158,17 ఫోర్లు, 1 సిక్సర్) తో కలిసి అద్భుత భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరూ ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగి, సత్ఫలితాన్ని సాధించారు. వికెట్లు కోల్పోయినా వేగంగా పరుగులు రాబట్టారు. ముఖ్యంగా స్మిత్ దూకుడుగా ఆడుతూ లంచ్ లోపే 80 బంతుల్లో సెంచరీ నమోదు చేశాడు. కాసేపటికే బ్రూక్ కూడా సెంచరీని పూర్తి చేసుకున్నాడు. లంచ్ తర్వాత మొత్తం సెషన్ ఆడి, భారత బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టారు. టీ విరామం వరకు బ్యాటింగ్ చేశారు. అయితే ఆరో వికెట్ కు 303 పరుగులు జోడించాక, ఆకాశ్ దీప్ మ్యాజిక్ డెలీవరితో బ్రూక్ ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యానికి తెరదింపాడు..స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని లోటును పూరిస్తూ, అనుభవం గల బౌలర్ గా సిరాజ్ జట్టును ముందుండి నడిపించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ టెయిల్ ను త్వరగా పెవిలియన్ కు పంపడంతో భారత్ కు భారీ ఆధిక్యం దక్కింది. అంతకుముందు క్రిస్ వోక్స్ (5)ను ఆకాశ్ దీప్ స్లిప్ క్యాచ్ ద్వారా ఔట్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్.. వరుసగా బ్రైడెన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్ లను డకౌట్లు చేసి ఫైఫర్ తో పాటు ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఆకాశ్ దీప్ నాలుగు వికెట్లతో రాణించాడు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లోని పది వికెట్లను ఈ ఇద్దరు పేసర్లే తీయడం విశేషం. మరో ఎండ్ లో నాటౌట్ గా నిలిచిన స్మిత్.. అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన ఇంగ్లాండ్ వికెట్ కీపర్ గా రికార్డులకెక్కాడు. ఓవరాల్ గా ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ లో ఆరుగురు బ్యాటర్లు డకౌట్ కావడం విశేషం. ఇక తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 587 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.



# అద్భుతంగా రాణించిన మహమ్మద్ సిరాజ్



ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. భారత్ 244 పరుగుల ఆధిక్యంలో ఉంది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత జట్టు 587 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 407 పరుగుల వద్ద నిలిపింది. మొహమ్మద్ సిరాజ్ చిచ్చర పిడుగులా ఇంగ్లీష్ జట్టుపై విరుచుకుపడ్డాడు. 19.3 ఓవర్లలో కేవలం 70 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ ఇప్పటివరకు భారత్ తరపున 37 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 102 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌పై అద్భుతంగా బౌలింగ్ చేయడం ద్వారా సిరాజ్ తన కెరీర్‌లో నాలుగో 5 వికెట్ల ఘనతను సాధించాడు. సిరాజ్ గతంలో ఆస్ట్రేలియా, వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లలో ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. 4 సంవత్సరాల క్రితం బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియాపై తొలిసారిగా ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టాడు. జూలై 2023లోనూ మొహమ్మద్ సిరాజ్ వెస్టిండీస్‌పై అద్భుతంగా రాణించి 5 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ 2024 జనవరిలో దక్షిణాఫ్రికాపై కేవలం 15 పరుగులకు 6 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటివరకు అతని టెస్ట్ కెరీర్‌లో ఇవి అత్యుత్తమ గణాంకాలు. ఇప్పుడు మియాన్ భాయ్ ఇంగ్లాండ్‌పై కూడా తన బౌలింగ్ సత్తాను మరోసారి చాటుకున్నాడు.

# భారత మహిళల జట్టు పరాజయం

ఇంగ్లాండ్ జట్టుతో లండన్ వేదికగా జరిగిన మూడో టీ20లో భారత మహిళల జట్టు పరాజయాన్ని చవిచూసింది. చివరి వరకు నువ్వా నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ పోరులో భారత్‌పై ఇంగ్లాండ్ పైచేయి సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుపై ఇంగ్లాండ్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఓపెనర్లు సోఫియా డంక్లీ 75 పరుగులు, వ్యాట్ హాడ్జ్ 66 పరుగులతో అద్భుతంగా రాణించారు. భారత బౌలర్లలో అరుంధతీ రెడ్డి, దీప్తి శర్మలు తలో 3 వికెట్లు పడగొట్టగా.. శ్రీ చరణి 2, రాధా యాదవ్ ఒక వికెట్ తీశారు. ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 166 పరుగులు మాత్రమే చేసింది. చివరి 2 ఓవర్లలో టీమిండియా విజయానికి 20 పరుగులు అవసరం కాగా.. 19వ ఓవర్లో 8 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్‌లో టీమిండియా విజయానికి 12 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో హర్మన్ ప్రీత్ కౌర్ ఉండడంతో విజయం భారత్‌దే అని అంతా భావించారు. కానీ చివరి ఓవర్ వేసిన ఇంగ్లండ్ పేసర్ లారెన్ బెల్ అద్భుతంగా బౌలింగ్ చేసి తొలి 5 బంతుల్లో 6 పరుగులు మాత్రమే ఇచ్చింది. చివరి బంతికి 6 రన్స్ అవసరం కాగా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ క్యాచ్ ఔటైంది. ఈ క్రమంలో భారత్ 5 పరుగుల తేడాతో పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. భారత బ్యాటర్లలో ఓపెనర్లు స్మృతి మంధాన(49 బంతుల్లో 56) అర్ధ శతకం బాదగా.. షఫాలీ వర్మ(27 బంతుల్లో 47) చెలరేగిపోయింది. జెమీమా రోడ్రిగ్స్(20), హర్మన్ ప్రీత్ కౌర్(23) పరుగులు చేశారు. టీమిండియా ఇప్పటికే రెండు మ్యాచ్ ల్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో విజయం సాధిస్తే సిరీస్ కైవసం చేసుకుని ఉండేది. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ ఫైలర్ రెండు వికెట్లు తీయగా.. ఎకిలిస్టోన్, వాంగ్ తలో వికెట్ సాధించారు. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 ఈ నెల 9న మాంచెస్టర్ వేదికగా జరగనుంది.



# విడాకుల పుకార్లు

## రూమర్స్‌ను పట్టించుకోమన్న అభిషేక్



కొన్ని రోజులుగా అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ విడాకులు అంటూ నానా రకాల రూమర్స్ వస్తున్నాయి. కానీ వాటిపై వీరిద్దరూ స్పందించట్లేదు. తరచూ వీరిద్దరూ వేర్వేరుగా కనిపిస్తుండటంతో ఈ రూమర్లు మరింత పెరుగుతున్నాయి. తాజాగా అభిషేక్ బచ్చన్ వీటిపై ఇన్ డైరెక్ట్ గా స్పందించాడు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని మా ఇంట్లో పెద్దగా పట్టించుకోం. కేవలం వర్క్ గురించి మాత్రమే మేం డిస్కస్ చేసుకుంటాం. ఖాళీగా ఉంటే అందరం కుటుంబ విషయాలను పంచుకుంటాం. మా అమ్మ, నా భార్య బయటి విషయాలను ఇంట్లోకి అస్సలు తీసుకురారు. బయట ఎన్ని రకాల రూమర్లు వచ్చినా వారు పెద్దగా పట్టించుకోరు. రీసెంట్ గా ఇలాంటివి మా గురించి ఎక్కువగా వస్తున్నాయి అంటూ అభిషేక్ పరోక్షంగా తమ విడాకుల రూమర్స్‌పై తెలిపాడు. మా కుటుంబం అంతా చాలా సంతోషంగా ఉన్నాం. ఎలాంటి సమస్యలు లేవు. నేను ఐశ్వర్యరాయ్ ను స్విట్జర్ లాండ్ లో 1995లో ఫస్ట్ -టైమ్ కలిశాను. అప్పుడే ఆమె నాకు ఎంతో నచ్చింది. ఫస్ట్ టైమ్ మేం డిన్నర్ కు వెళ్లాం. అప్పటి నుంచే ఇద్దరి మధ్య క్లోజ్ నెస్ పెరిగింది. ఆమె వ్యక్తిత్వం అంటే నాకు ఎంతో ఇష్టం. మా నాన్నగారి సినిమాల్లో నటిస్తుందని తెలిసి ఇంకా సంతోషించాను. మెల్లిమెల్లిగా ఇద్దరం ఒకరికొకరం అర్థం అయ్యాం. మా ఇద్దరి మధ్య అప్పుడు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎప్పటికీ మేమంతా కలిసే ఉంటాం. నా కూతురు ఆరాధ్య అంటే మాకు ఎంతో ఇష్టం. ఇప్పటికీ ఆమెకు ఫోన్ లేదు. ఆమె మా ఇంటి గౌరవాన్ని కాపాడుతోంది. ఆమె ఎదుగుదల పట్ల మేం ఎంతో సంతోషంగా ఉన్నాం. ఎప్పటికీ ఆమె వ్యక్తిత్వానికి మేం గౌరవం ఇస్తూనే ఉంటాం అని చెప్పారు అభిషేక్ బచ్చన్.

# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్..

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథా నాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శ కుడు.వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-ట్రైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కని పించాడు. హీరోయిన్ మాళవిక,హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.





# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి

సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు. వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యింటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ప్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.

# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్

కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లుసమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లుగానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.